# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1






ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 263 | గురువారం 18-09-2025 | పేజీలు : 12 | వెల-3


## అభివృద్ధిలో వేగం



ఏపీలో సానుకూల వాతావరణం.. సమర్థ నాయకత్వంతో ముందుకు
చంద్రబాబు వల్లే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
చేతల్లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ
విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్.. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం
ఏపీ-యూకే బిజినెస్ ఫోరం రోడ్‌షోలో లోకేశ్.. ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో చర్చలు

2లో




# డబుల్ ధమాకా

డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్
పరిశ్రమల అభివృద్ధికి ఇదే సరైన సమయం
దేశాన్ని పటిష్ట నాయకత్వం నడిపిస్తోంది
జీసీసీలకు ప్రపంచ కేంద్రంగా భారత్

2లో

ఏపీలో పరిశ్రమలకు సత్వర అనుమతులు
లాజిస్టిక్ సౌకర్యాల పెంపుపై ప్రత్యేక ఫోకస్
ఆగస్టుకల్లా భోగాపురం విమానాశ్రయం రెడీ
గంటలో గమ్యం చేరేలా విమానాశ్రయాలు
సీఐఐ జీసీసీ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లో సీఎం
జీసీసీలు అంటే గుర్తొచ్చేది భారతీయులే
అవి బ్యాక్ ఆఫీసులు కాదు.. ఫ్యూచర్‌రెడీ సెక్టార్
వీటి అభివృద్ధికి ఏపీ అనుకూలం: నిర్మల

దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సరైన నాయకత్వం దేశాన్ని నడిపిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయడం వల్ల డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధ్యమైందని చెప్పారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు భారత్ ప్రపంచ కేంద్రంగా మారుతోందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



## అమరావతి అసైన్డ్ రైతులకు శుభవార్త

ల్యాండ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో ఆ పదం తొలగింపు
ఇకపై పట్టా భూమిగా పేర్కొనాలని ప్రభుత్వ ఉత్తర్వులు
సీఎం చంద్రబాబు ఆదేశాలతో తొలగిన కష్టాలు

2లో

రాజధాని అమరావతికి భూమిలిచ్చిన రైతులకు భారీ ఊరట లభించింది. ల్యాండ్ పూలింగ్ విధానంలో సీఆర్డీఏకు భూములిచ్చిన రైతులు, భూ యజమానుల 'అసైన్డ్' కష్టాలు తొలగిపోయాయి. అసైన్డ్ భూములను రాజధానికి ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్‌ల ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో 'అసైన్డ్' అని ఉంటుంది. దీనివల్ల తమ భూములకు సరైన ధర రావడం లేదని, తక్కువ రేట్లకు విక్రయించుకోవాల్సి వస్తోందని రైతులు

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...



తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ ప్రకటన
'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం
పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

2లో

## పెరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం



2లో

నెల్లూరు జిల్లాలో ఘోర ప్రమాదం.. చిన్నారితో సహా ఏడుగురు దుర్మరణం- పవన్ తీవ్ర ఆవేదన



2లో

## ఉచ్చు బిగుస్తోంది!

మద్యం స్కాం 3వ చార్జిషీట్‌లో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి పేరు ప్రస్తావన
పొదిలి కేంద్రంగా నగదు పంపిణీ అయినట్లు గుర్తింపు

# సిరిసిల్లలో ప్రోటోకాల్ వివాదం

కలెక్టర్ ఆలస్యం...
జెండా ఎగరేసిన ప్రభుత్వ విప్



ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు ఆలస్యంగా వచ్చిన సిరిసిల్ల కలెక్టర్
కలెక్టర్ రాక ఆలస్యం కావడంతో ఎగరేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

2లో

మరోసారి వివాదంలో చిక్కుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. జిల్లాలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఆయన వ్యవహరించిన తీరు ప్రోటోకాల్ ఉల్లంఘనగా మారడం చర్చనీయాంశమైంది. నిరీ?త సమయానికి కలెక్టర్ హాజరు కాకపోవడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించడం గమనార్హం.సిరిసిల్లలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా వందనం



# నేతల పోరు.. మారని తీరు..

అధికార కాంగ్రెస్‌లో సద్దుమణగని అంతర్గత విభేదాలు
తాజాగా మంత్రి కొండా వర్సెస్ ఎమ్మెల్యే నాయిని మధ్య ధర్మకర్తల రగడ
ప్రజాపాలన దినోత్సవ వేళ ఈ సారి వరంగల్‌లో జెండావిష్కరణ చేయనున్న మంత్రి సురేఖ

2లో

ఎమ్మెల్యేలతో విభేదాలే కారణమని రాజకీయవర్గాల్లో ప్రచారం
స్టేషన్‌ఘన్‌పూర్‌లో తాటికొండ మాటల దాడి.. కడియం వర్గం కన్నెర్ర.
స్పీకర్ చర్యలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం
నేతల మధ్య మంటలతో అయోమయంలో శ్రేణులు

## ఆర్టీసీలో 1743 పోస్టుల భర్తీ!

8 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
నోటిఫికేషన్ జారీ చేసిన పోలీస్ నియామక బోర్డు
ఆర్టీసీ నియామక విభాగాన్ని పక్కన పెట్టిన వైనం! - మొత్తం ఖాళీలు 3080.. సగం పోస్టులకే నోటిఫికేషన్

2లో




నేటి నుంచి పోషణ మాసం
పోషకాహార లోప నివారణకు శ్రీకారం
నేటి నుంచి అక్టోబరు 16 వరకు నిర్వహణ
విజయవంతానికి ప్రత్యేక ప్రణాళికలు
ఇప్పటికే కింది స్థాయి అధికారులకు దిశా నిర్దేశం
జిల్లాలో ఐదు ప్రాజెక్టులు, 1,437 కేంద్రాలు

# 'ఆమె'కు ఆరోగ్యం

2లో

# డబుల్ ధమాకా

పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంటున్నారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నేతృత్వంలో విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో బుధవారం నిర్వహించిన జీసీసీ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ప్రధాని మోదీ దేశానికి గొప్ప ఆస్తి అని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులను గుర్తించడమే కాకుండా గౌరవిస్తున్నారని అన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ సాధించే వారిలో ప్రపంచంలో భారతీయులే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో భారతదేశం ఆర్థికంగా మొదటి స్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీకీ ప్రధాన ఆర్థిక వనరుగా వేయి కి.మీ. కోస్తా తీరం ఉందన్నారు. రాష్ట్ర విభజన తరువాత వచ్చిన ఇబ్బందులను అధిగమించినా, గత వైసీపీ ప్రభుత్వం వల్ల రాష్ట్రం చాలా అవకాశాలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతగల ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు ఎవరైనా ముందుకువస్తే కేవలం రెండు నుంచి మూడు రోజుల్లోనే గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నామని తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**విశాఖకు మెట్రోరైలు ప్రాజెక్టు** "వచ్చే నెలలోనే విశాఖపట్నానికి గూగుల్ డేటా సెంటర్ వస్తుంది. అదేవిధంగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టులో వచ్చే ఆగస్టు నుంచి కార్యకలాపాలు మొదలవుతాయి. విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టు కూడా వస్తుంది. ఏపీలో విశాఖ బెస్ట్ నగరం. రాష్ట్రంలో ప్రతి 50 కి.మీ.కు ఒక పోర్టు నిర్మిస్తున్నాం. గంట ప్రయాణిస్తే సమీపంలోని నగరానికి చేరుకునేలా ఎక్కడికక్కడే విమానాశ్రయాలు నిర్మించాం.. ఇంకా కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్ కంటే మిన్నగా అమరావతిలో మరో విమానాశ్రయం నిర్మిస్తున్నాం. రహదారులు, రైల్ కనెక్టివిటీ కూడా పెంచుతున్నాం. అమరావతికి బుల్లెట్ రైలు తీసుకువచ్చే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. రాష్ట్రంలో లాజిస్టిక్ సౌకర్యాల పెంపుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాం. అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నాం. అమరావతి చక్కటి గ్రీన్‌ఫీల్డ్ సిటీగా మారుతుంది. అంతా అక్కడికి వచ్చి సెటిల్ కావాలి. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నాం. ఆధార్ డేటాతో పథకాల పంపిణీకి మైక్రో ప్లానింగ్ చేస్తున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్ సాయంతో 'సంజీవని' పథకం అమలు చేయబోతున్నాం. ప్రతి పౌరుడి ఆరోగ్య రికార్డ్ ప్రభుత్వం వద్ద ఉంటుంది. రియల్ టైమ్ డేటాతో పరిపాలన సాగుతోంది. వాట్సాప్ ద్వారా 725 సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. 'ఒక కుటుంబం.. ఒక ఉద్యోగం నినాదం' నుంచి 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్తకు మారాం. ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదగాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆలోచనలకు రూపం ఇస్తాం" అని సీఎం చెప్పారు. మహిళలకు భద్రత కల్పించే నగరాల్లో విశాఖపట్నం మొదటి స్థానాన్ని పొందిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు.

**పెట్టుబడులపై ఫ్రాన్స్ బృందంతో సీఎం చర్చలు** ఫ్రాన్స్‌కు చెందిన ప్రతినిధులతో చంద్రబాబు విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లేమీ బృందంతో పెట్టుబడులపై సీఎం చర్చించారు. ఏపీలో కీలక రంగాలైన ఏరోస్పేస్, రక్షణ, పునరుత్పాదక ఇంధన, పోర్టులు, మారీటైమ్ లాజిస్టిక్స్, ఉన్నత విద్య, కోల్డ్ చెయిన్, లైఫ్-సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ రంగాలతో పాటు స్టార్టప్, ఇన్నోవేషన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

**సొంత భూమిలోనూ ఐటీ పార్కులకు అనుమతి**
**రాష్ట్ర ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్** రాష్ట్రంలో ఎవరైనా వారి సొంత భూమిలో ఐటీ పార్కు ఏర్పాటు చేయదానికి ముందుకువస్తే ప్రభుత్వం అనుమతులు ఇస్తుందని ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తెలిపారు. జీసీసీ బిజినెస్ సమ్మిట్‌లోని చర్చా కార్యక్రమంలో ఆ యన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ, సొంత భూముల్లో ఐటీ పార్కుల ఏర్పాటును స్వాగతిస్తామన్నారు. కొంత ప్రైవేటు భూమి ఉండి, పక్కన ప్రభుత్వ భూమి కూడా అవసరమైతే దానిని కూడా సమకూరుస్తామన్నారు. జీసీసీలకు అవసరమైన పూర్తి సహకారం ఇస్తామన్నారు. జీసీసీ నిర్వాహకులు మాట్లాడుతూ, ఎయిర్ కార్గో ద్వారా రాష్ట్రంలోనే ఎలక్ట్రానిక్స్ దిగుమతి చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.

# అభివృద్ధిలో వేగం

సమర్థ నాయకత్వం, ప్రభుత్వ నిర?యాల్లో వేగం, యువ నేతల ఉత్సాహంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి లోకేశ్ చెప్పారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్‌ను స్లోగన్‌కే పరిమితం చేయకుండా చేతల్లో చూపుతున్నామన్నారు. ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు జరగనున్న నేపథ్యంలో మంగళవారం రాత్రి లండన్‌లో ఏపీ-యూకే బిజినెస్ ఫోరం రోడ్‌షో జరిగింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్, పాల్‌మాల్ కన్వెన్షన్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టెక్-మహీంద్రా యూరప్ బిజినెస్‌హెడ్ హర్షుల్ అస్నాని సంధానకర్తగా వ్యవహరించారు. ప్రముఖ కంపెనీలైన హిందూజా గ్రూప్, రోల్స్ రాయిస్, అపోలో టైర్స్, ఆర్సెలార్ మిట్టల్, కోవెంట్రీ యూనివర్సిటీ ప్రతినిధులతో లోకేశ్ ద్వైపాక్షిక చర్చలు చేశారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామిక భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ పార్టనర్స్‌తో రోడ్‌షోలను నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో లోకేశ్ ఇంకా ఏం మాట్లాడారంటే.. "గడచిన 15 నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థనాయకత్వం వల్ల రూ. 10 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు కారణాలు ఉన్నాయి. ఇందులో మొదటిది, గట్టి ట్రాక్ రికార్డు ఉన్న లీడర్‌షిప్. రాష్ట్రానికి సుస్థిరమైన నాయకత్వం. చంద్రబాబు క్రెడిబిలిటీ, లీడర్‌షిప్ క్వాలిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచమంతటికీ ఆయన సమర్థనాయకత్వం గురించి తెలుసు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను చంద్రబాబు అదుతేంగా తీర్చిదిద్దారు. ఇప్పుడు కొత్త రాష్ట్రాన్ని కూడా అదేతరహాలో అభివృద్ధి చేస్తున్నారు.

**పెద్ద సంస్థలను రప్పించాం** రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందడానికి రెండో కారణం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ అమలు. ప్రాజెక్టు ఆరునెలలు ఆలస్యమైతే మొత్తం బిజినెస్ ప్లాన్ దెబ్బతింటుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మాటల్లోనే కాకుండా చేతల్లో అమలు చేస్తున్నామన్న సంకేతాలను ప్రపంచానికి ఇస్తున్నాం. భారత్‌లో అతి పెద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీట్‌ప్లాంట్ రాష్ట్రంలో ఏర్పాటు కాబోతోంది. ప్రతిపాదనలపై చర్చల సమయంలో ఆ స్టీల్ ప్లాంట్ మూడు ప్రధానాంశాలను ప్రభుత్వం ముందుంచింది. వాటిని కేవలం పన్నెండు గంటల్లోనే పరిష్కరించాం. ఈ నవంబరు నుంచే ఆర్సెలార్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ విశాఖకు త్వరలోనే రాబోతోంది. టీసీఎస్ లాంటి పెద్ద సంస్థలను రప్పించడం ద్వారా రాష్ట్ర ప్రతిష'ను పెంచేందుకే ఎకరా 99 పైసల చొప్పున ఇస్తున్నాం.

**అభివృద్ధి తపనతో యువనాయకత్వం** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి వేగవంతం కావడానికి ఉత్సాహంగా పనిచేసే యువ నాయకత్వం మూడో కారణం. అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా 50 శాతం మంది గెలిచారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. రాష్ట్రం స్టార్టప్ స్టేజ్‌లో ఉన్నందున.. వారందరిలోనూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబు అధ్యక్షతన పారిశ్రామిక సంస్థలతో అవగాహన ఒప్పందాలతోనే సరిపుచ్చకుండా ప్రాజెక్టులన్నింటినీ వాస్తవ రూపంలోకి తీసుకొచ్చి ఉత్పత్తి చేపట్టేలా చర్యలు చేపడుతున్నాం. రాబోయే ఐదేళ్లలో పారిశ్రామికరంగంలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ధ్యేయం.

**సాంకేతిక ప్రగతి ముఖచిత్రం మారుతోంది** దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అదుతేమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డేటా సిటీ నిర్మాణంతో అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబై కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కాబోతోంది. రాబోయే మూడేళ్లలో ఆ పనులన్నీ పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే. ఇంకా ఎన్నో ప్రతిష'త్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నాం. ఇవన్నీ ఫలప్రదమైతే.. రాష్ట్ర సాంకేతిక ప్రగతి రూపురేఖలు సమూలంగా మారిపోతుంది. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఆంధ్రప్రదేశ్ ఐటీ ముఖచిత్రం ప్రపంచస్థాయికి చేరుకుంటుంది. ఐటీ విప్లవంతో భారతదేశం లబ్ధి పొందింది. ఏపీ బలపడింది. కృత్రిమ మేధ ద్వారా వచ్చే అవకాశాలు అందిపుచ్చుకునేందుకు స్కిల్ అప్‌గ్రేడేషన్‌ను అమలు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఏఐ గేమ్ చేంజర్ కాబోతోంది. పారిశ్రామిక ప్రగతికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతో కూడిన పాఠ్యాంశాలను విద్యలో అమలు చేస్తున్నాం. విజన్-2047 లక్ష్యంతో ప్రధానమైన 2.4లక్షల ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవడానికి ఏటా 15 శాతం వృద్ధి రేటు సాధించాలి. ఈ దిశగా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. మాప్రయాణంలో ప్రపంచ భాగస్వాములను జత చేసుకుంటున్నాం. స్పేస్ సిటీ నిర్మించబోతున్నాం." అని వెల్లడించారు. ఎరిక్సన్, సియెంట్, ఇవాంటే గ్లోబల్,ఏఐ ఓపెన్‌సెక్, బ్యాంక్ ఆఫ్ అమెరికాతో పాటు అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్, ఫైనాన్స్, ఇంధన, టెక్నాలజీ, లండన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృషా? హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పెరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దురెటనపై ఆయన బుధవారం ఓ ప్రకటన ద్వారా స్పందించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులు తనకు వివరించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్రంలో ఇసుక, కంకర రవాణా చేసే వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇసుక, కంకర తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో, రాంగ్ రూట్లలో వెళుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన సూచించారు.

# సిరిసిల్లలో ప్రోటోకాల్ వివాదం

కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అయితే, జిల్లా ప్రథమ పౌరుడైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాత్రం సమయానికి వేడుకలకు చేరుకోలేదు. ఆయన కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కొంతసేపు వేచి చూశారు. సమయం మించిపోతుండటంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ లేకుండానే జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ఉన్నతాధికారులు సమయపాలన పాటించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

# ఉచ్చు బిగుస్తోంది!

రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నమద్యం ముడుపుల కేసు వ్యవహారం జిల్లాలోని వైసీపీ నేతల్లోనూ గుబులు రేపుతోంది. కోర్టుకు సిట్ సమర్పించిన 3వ చార్జిషీట్‌లో వైసీపీకి చెందిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేరును ప్రస్తావించింది. అందులోనే పొదిలి కేంద్రంగా నగదు పంపిణీ జరిగినట్లు, ఆమొత్తం ఒంగోలులో వైసీపీ వలంటీర్లకు అందినట్లు పేర్కొనడం ఆందోళన పెరగటానికి కారణమైంది. ప్రధానంగా మద్యం ముడుపుల డబ్బు పంపిణీలో కీలకంగా ఉన్న ఏ38 చెవిరెడ్డి గత ఎన్నికల్లో ఒంగోలు లోక్‌సభ నుంచి పోటీచేసి ఉన్నారు. దీంతో ఈ వ్యవహారం జిల్లాలోని నాటి వైసీపీ అభ్యర్థుల మెడకు కూడా చుట్టుకునే అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ ముడుపుల కేసు దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారులు 3వ చార్జిషీట్‌ను రెండురోజుల క్రితం విజయవాడ ఏసీబీ కోర్టులో సమర్పించారు. అందులో ఈ అక్రమ సంపాదనను గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు అనుకూలంగా ఓట్ల కొనుగోలుకు వెచ్చించారన్న అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి తాడేపల్లికి అక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు డబ్బు పంపిణీ జరిగినట్లు గుర్తించారు. అందులో 38వ నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాత్ర కీలకమని కూడా పేర్కొన్నారు. గత ఎన్నికల్లో చెవిరెడ్డి ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి క్యాంపెయిన్‌లో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో గత ఎన్నికల ప్రచార సమయంలో ఎన్టీఆర్ జిల్లాలో పోలీసులకు దొరికిన డబ్బు ఎన్నికల అనంతరం తమవేనని ఒంగోలు ప్రాంతానికి చెందిన వ్యాపారి ప్రద్యుమ్న అధికారులకు తెలిపారు. ఆయన చెవిరెడ్డి అనుచరుడన్న విషయాన్ని తదనంతరం సిట్ అధికారులు బయటపెట్టారు. ఆ విషయంతో ఈ కేసులో జిల్లాకు సంబంధించి ఎలాంటి అంశాలు వెలుగు చూస్తాయోనన్న ఆందోళన వైసీపీ నేతల్లో గతంలోనే ఆరంభమైంది. **బూచేపల్లి పేరు ప్రస్తావనతో గుబులు** సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన 3వ చార్జిషీట్‌లో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి పేరును ప్రస్తావించారు. అంతేగాక పొదిలి కేంద్రంగా మద్యం ముడుపుల డబ్బు ఓట్ల కొనుగోలుకు సరఫరా అయినట్లు కూడా పేర్కొన్నారు. అప్పట్లో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పొదిలి సమీపంలో తన క్యాంపు ఆఫీసును ప్రారంభించి అక్కడి నుంచే ఒంగోలు లోక్‌సభలో తన ఎన్నికల వ్యూహాన్ని నడిపిన విషయం విదితమే. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కృష? వ్యాలీ అపార్ట్‌మెంట్ నివాసి, ఈ కేసులో 34వ నిందితునిగా ఉన్న వెంకటేష్‌నాయుడు నివాసం నుంచి నగదు తాడేపల్లికి చేరి అక్కడి నుంచి జిల్లాకు వచ్చినట్లుగా చార్జిషీట్‌లో పేర్కొన్నారు. అలా వచ్చిన కొంత నగదును ఒంగోలులో వైసీపీ వలంటీర్లకు అందజేసినట్లు కూడా సిట్ స్పష్టం చేసింది. అలాగే పొదిలి కేంద్రంగా వ్యవహారం సాగినట్లు కూడా పేర్కొనటం విశేషం. 2024 ఏప్రిల్ 21, 22 తేదీలలో కేసులో 35వ నిందితునిగా ఉన్న చెవిరెడ్డి అనుచరుడు బాలాజీకుమార్ యాదవ్, చెవిరెడ్డి పొదిలిలో కలుసుకున్నట్లు పేర్కొన్నారు.

# 'ఆమె'కు ఆరోగ్యం

ఆరోగ్యవంతమైన సమాజం కోసం రాష్ట్ర సర్కారు నడుబిగించింది. ఇందులో భాగంగా ప్రభుత్వం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ఏటా ఏటా నెల రోజుల పాటు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తారు. అందులో భాగంగా ఈ ఏడాది పోషణ మాసాన్ని విజయవంతం చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార సందేశాన్ని ప్రతీ ఇంటికి పంపనున్నారు. అందుకు సంబంధించి నెల రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రాజెక్టుల వారీగా పోషణ మాసం నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరీ చేసింది.

**నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి..** మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్, గూడూరు, మహబూబాబాద్, మరిపెడ, తొర్రూరు ప్రాజెక్టుల పరిధిలోని 1437 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషణ మాసం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య శాఖ అధికారులతో సమన్వయ సమావేశాలను నిర్వహించారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో పోషణ మాసంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి అక్టోబరు 16 వరకు జరుపతలపెట్టిన పోషణ మాసంలో ప్రతీరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రధానంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం కొనసాగనుంది. ఇందులో ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించనున్నారు.

**నేటి నుంచి ప్రారంభం ..** పోషణ మాసం తొలిరోజు సెప్టెంబరు 17న అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, శిశువులు, చిన్నారుల పోషణపై సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. పౌష్టికాహార అనుబంధ వంటకాల తయారీపై పోటీలు ఏర్పాటు చేయనున్నారు. 18న కిషోర బాలికలకు పరీక్షలు, పిల్లల కోసం బరువు, ఎత్తు కొలతలు తీయడం అదే విధంగా ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించే విషయంపై అవగాహన, 19న తల్లిదండ్రులతో పోషకాహారం ప్రతిజ్ఞలు, 22న అంగన్‌వాడీ కేంద్రాల్లో బొమ్మల ప్రదర్శనలు, 23న పౌష్టికాహార పదార్థాలపై వినియోగంపై అవగాహన, 24న బిడ్డపుట్టిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు పట్టించడంపై అవగాహన సమావేశాలు, 26న పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల భాగస్వామ్యంపై పోషణ సమావేశాలు, 29న తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం, 30న స్థానిక వంటలు, చిరు ధాన్యాలు, ఫలాలు, కూరగాయలపై అవగాహన కల్పిస్తారు. అక్టోబరు 2న పోషణ లోపం ఉన్న పిల్లలకు ఆకలి పరీక్షలు నిర్వహించడం, 3న గ్రామ, వార్డు సభలు, 4న పర్యావరణ రక్షణపై ప్రతిజ్ఞలు, 6న పోషణ లోపం ఉన్న పిల్లల జాబితా తయారు చేయడం, 8న పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన, 9న తక్కువ నూనె, చక్కెర వినియోగంతో తయారు చేసిన వంటకాల ప్రదర్శన , 11న అంగన్‌వాడీ కేంద్రాల శుభ్రత, 13న పాఠశాలల్లో మీరు తినేఆహారం మీ పెరుగుదల అంశంపై వ్యాసరచన, క్విజ్ పోటీలు 14న పాఠశాలల్లో మొక్కలు నాటడం, 15 అంగన్‌వాడీ కేంద్రాల్లో సలహా సమావేశాలు, 16న జింక్ ఫుడ్, అధికబరువు తదితర అంశాలపై అవగాహన సమావేశాల ఏర్పాటుతో పోషణ మాసం ముగియనుంది.

**పోషణ మాసం విజయవంతానికి చర్యలు : శిరీష, జిల్లా సంక్షేమ శాఖ అధికారి** పోషణ మాసం విజయవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు కొనసాగుతాయి. ఇప్పటికే జిల్లా, మండలస్థాయిలో సంబంధిత అధికారులతో కో-ఆర్డినేషన్ సమావేశాలు జరిగాయి. చిన్నారులు, మహిళల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం పోషణమాసాన్ని నిర్వహిస్తుంది. నెల రోజుల పాటు ప్రభుత్వం సూచించిన విధంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తాం.

# ఆర్టీసీలో 1743 పోస్టుల భర్తీ!

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎసఆర్టీసీ)లో ఉద్యోగాల భర్తీకి తొలి ప్రకటన వెలువడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇప్పటి వరకు ఆర్టీసీ నుంచి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. ఆర్టీసీలో 3080 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఏడాది కిందట అనుమతి ఇవ్వగా.. అధికారులు తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా ఆర్టీసీ నియామక విభాగం ద్వారా కాకుండా ఈ సారి రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు ద్వారా ఖాళీలను భర్తీ చేయనున్నారు. టీజీఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వీవీ శ్రీనివాసరావు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. మొత్తం 1743 పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ఇందులో డ్రైవర్ 1000, శ్రామిక్ 743 పోస్టులు ఉన్నాయి. అక్టోబరు 8 నుంచి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేందుకు అక్టోబరు 28 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉంటుందని శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్హత, ఇతర వివరాల కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీజీపీఆర్‌బీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. డ్రైవర్లకు పే స్కేల్ రూ.20,960-60,080బీ శ్రామిక్‌లకు రూ.16,550-45,030 వరకు ఉంటుందని వెల్లడించారు.

# అమరావతి అసైన్డ్ రైతులకు శుభవార్త

వాపోతున్నారు. దీనిపై ఎప్పటి నుంచో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సీఆర్డీఏ అధికారులకు కూడా పలుమార్లు వినతులు సమర్పించుకున్నారు. దీంతో రైతులు, భూయజమానుల ఇబ్బందిని సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో 'అసైన్డ్' పదం తొలగించి, పట్టా భూమి అని పేర్కొనాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చట్టం 9.24లోని కాలమ్ నంబర్ 7, రూల్ నంబర్ 11(4) క్లాజ్‌ను సవరిస్తూ ప్రభుత్వం బుధవారం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ల్యాండ్ పూలింగ్ ఓనర్‌షిప్ సర్టిఫికెట్‌లో 'అసైన్డ్' పదానికి బదులు 'పట్టా భూమి' అని పేర్కొనాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ జీవో ఎం.ఎస.నంబర్ 187ను విడుదల చేశారు.

# నేతల పోరు.. మారని తీరు..

ఓరుగల్లులో రాజకీయాలు మళ్లీ హీటెక్కుతున్నాయి. కాంగ్రెసలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మధ్య మాట ల యుద్ధం పతాకస్థాయికి చేరింది. ?ధర్మకర్తల నియామకంపై నాయిని చేసిన వ్యాఖ్యలు అగ్గిరాజేస్తున్నాయి. దీనికి తోడు ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను సురేఖ వరంగల్ జిల్లాలో అవిష్కరణ చేసేలా ఉత్తర్వులు రావడానికి నేతల మధ్య విభేదాలే కారణమనే చర్చ జరుగుతోంది. మరోవైపు స్టేషన్‌ఘనపూర్ రాజకీయం రణరంగంగా మారుతోంది. స్పీకర్ అనర్హత వేటుపై దృష్టి సారించటంతో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఎమ్మెల్యే కడి యం టార్గెట్‌గా మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. కడియం వర్గీయుల కన్నెర్రతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల దాడులు రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

**కాంగ్రెసలో ఆగని లొల్లి** కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్య పోరుకు బ్రేకు లు పడటం లేదు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేల మధ్య ఉన్న విభేదాలకు అధిష'నం కూడా చెక్ పెట్టలేకపోతోంది. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా పోచమ్మమైదాన్ వద్ద జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు చేసిన కామెంట్లు చర్చనీయాంశంగా మారాయి. మురళిపై చర్యలు తీసుకోవాలంటూ ఐదుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అధిష'నం వద్ద ఫిర్యాదులు చేశారు. ఈ గొడవ ఇటీవలే సద్దుమణుగుతున్న వేళ.. తాజాగా భద్రకాళి ఆలయ ధర్మకర్తల నియామకంలో మంత్రి తన పరిధి దాటుతున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరోసారి హీట్ పుట్టించాయి. అదృష్టం కొద్దీ రాజేందర్‌రెడ్డి గెలిచారని, అధిష'నం సూచించిన వారినే ధర్మకర్తలుగా నియమించామని, దేవాదాయశాఖ మంత్రిగా తనకు ఆ స్వేఛ్ఛ లేదా అని మంత్రి సురేఖ కౌంటర్ ఇచ్చారు. అయితే పార్టీలు మారితే నాలుగైదు సార్లు ఎమ్మెల్యేను అవుతానని నాయిని మాటల దాడికి దిగటంతో ఓరుగల్లు రాజకీయాలు మరోసారి రాష్ట్రవ్యాప్తంగా సంచలనమవుతున్నాయి. ఇదిలావుండగా, మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం జరుగుతున్న వేళ ప్రజాపాలన దినోత్సవానికి అతిథులు జిల్లాలు మారటం రాజకీయాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. గత ఏడాది జరిగిన ప్రజాపాలన దినోత్సవంతో పాటు రిపబ్లిక్ డే, స్వాతంత్ర్య వేడుకలకు మంత్రి సురేఖ హనుమకొండ జిల్లాకు, మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరంగల్ జిల్లాకు అతిథులుగా పాల్గొని జాతీయ జెండా అవిష్కరణ చేసేవారు. అయితే బుధవారం ప్రజాపాలన వేడుకలకు హనుమకొండ జిల్లాకు పొంగులేటిని, వరంగల్‌కు సురేఖను మార్చడం వెనుక ఎమ్మెల్యేల ఒత్తిడి ఉందా..? లేక సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత జిల్లా కావటం వల్లనే వరంగల్‌కు మార్చారా..? అనేది చర్చనీయాంశంగా మారింది. మంత్రి సురేఖపై అధిష'నానికి ఫిర్యాదు చేసిన నాయిని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాషరెడ్డిల నియోజకవర్గ కేంద్రాలు హనుమకొండ జిల్లాలో ఉన్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లోని కొన్ని మండలాలు, వార్డులు హనుమకొండ జిల్లాలో ఉన్నాయి. దీంతో అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు ఈ మార్పు జరిగిందా? లేక మంత్రి సురేఖ సొంత నియోజకవర్గ కేంద్రంతో జాతీయ జెండాను అవిష్కరించేలా వరంగల్‌కు మార్చారా? అనేది చర్చనీయాంశంగా మారింది. **చేతులు కలిసేదెప్పుడో..?** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య సయోధ్య కరువైందనే చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై కొండా మురళి చేసిన ఘాటు వ్యాఖ్యలపై అధిష'నం సీరియస్‌గా తీసుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేదనే చర్చ ఉంది. కనీసం విభేదాలు ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రి కొండా సురేఖ దంపతులు.

# భారతదేశం అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ.





## పేద,మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ తగ్గింపు. 22 నుంచి నిత్యావసర వస్తువులు తగ్గింపు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు కు సేవాకార్యక్రమాలు.

నంద్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17 (పల్లె వెలుగు) భారతదేశం అభివ ృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందరరేగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.బిజెపి పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయం వద్ద బిజెపి ,నాయకులు,కార్యకర్తలు తో కేసి ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బాలాజీ కాంప్లెక్ లోని కళ్యాణ మండపం లో భారీ సంఖ్యలో రక్తదానం చేశారు.ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి రోగులకు,వారి బంధువులకు అన్నదానం చేశారు.ఈ సందరరేగా అభిరుచి మధు మాట్లాడుతూ భారతదేశం అభివ ృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారని అన్నారు.నిత్యవసర వస్తువులు భారీగా పెరగడంతో పేద,మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను కలిసివేశాయన్నారు.ఈ నెల 22 నుంచి జీఎస్టీ తగ్గించడంతో 355 రకాల వస్తువులు తగ్గుముఖం పడతాయన్నారు.చిన్న,చిన్న వస్తువులతో పాటు కార్ల వరకు భారీగా ధరలు అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు.దేశ వ్యాప్తంగా ప్రధాని పుట్టినరోజు వేడుకల సందరరేగా 15 రోజులు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.మనిషి ప్రణయ్ ఎంతో విలువైనదని రక్తం దొరకక ఎందరో మ ృత్యువాత పడుతున్న విషయాన్ని ద ృష్టిలో పెట్టుకొని దేశ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి,రక్తాన్ని సేకరించి ఎందరో ప్రాణాలు నిలబెట్టడానికి ఆయన పెద్ద మనసుకు సెల్యూట్ చేయాల్సిందే అన్నారు. పూట గడవక ఎందరో ఆకలికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి అన్నదానాలు చేస్తే పలువురు కడుపు నిండుతుందన్నారు.సేవా పహాడ్ అనే పేరుతో ఎన్నో మంచికార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.నంద్యాల జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నాయకులు,బూతు కమిటి సభ్యులు సేవాకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు.పుట్టినరోజు వేడుకలు నాయకులు స్వలాభం కోసం చేసుకునేవారని,ప్రధాని ఆడంబరాలకు పోకుండా ప్రజల సమస్యలు గుర్తించి సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.దేశవ్యాప్తంగా ఎందరో రక్తదానం,అన్నదానం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్, కసెట్టి క ృష?మూర్తి,కసెట్టి చంద్రశేఖర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ,నిమ్మకాయల సుధాకర్,ఉపేంద్రనాథ రెడ్డి,చంద్ర,బాలముని, బెక్కెం నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



పాణ్యం, సెప్టెంబర్ 17, పల్లె వెలుగు: మండల పరిధిలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత కావాలన్నారు.రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటంతో పాటు,దాతల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందన్నారు. రక్తంలో ఇనుము స్థాయిని మరియు హ ృదయ సంబంధిత వ్యాధులను నియంత్రించడానికి రక్తదానము ఎంతో అవసరమని,యువతలో మానవతా విలువలు పెరుగుతాయని తెలియజేశారు.ప్రస్తుత దినాలలో కిడ్నీ డయాలసిస్, యాక్సిడెంట్స్ మరియు ఇతరత్రా వ్యాధుల ద్వారా బాధపడుతున్న వారికి ఈ కళాశాల తరపున రక్తదానం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వసంత్ చవాన్,మెడికల్ ఆఫీసర్ డా. జానకి, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ సురేష్, వైద్య సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా మరియు ఏఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీలు మాట్లాడుతూ.. విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని తెలిపారు. కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ జీవితం నుండి నేర్చుకోవచ్చని అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని శిల్పకారులు, కళాకారులు తమ సూార్తీగా భావించి ఆయనకు ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. వివిధ వ ృత్తులలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరి వెనుక ఉన్న ప్రేరణే విశ్వకర్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు ఏఆర్ డీఎస్పీ భాస్కర్ రావు, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన నంద్యాల పోలీసులు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు కేవలం దేవతల శిల్పి మాత్రమే కాదు, కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ ఆదర్శం అన్నారు.విశ్వకర్మను నిర్మాణ శాస్త్రానికి స ృష్టికర్తగా, (ఆర్కిటెక్చర్) ఆద్యుడిగా భావిస్తారు. ఆయన దేవతల కోసం స్వర్గలోకం, ద్వారకా నగరం, ఇంద్రప్రస్థ వంటి అదుతేమైన నిర్మాణాలను స ృష్టించారు. అంతేకాకుండా, దేవతల ఆయుధాలైన వజ్రాయుధంతో సహా అనేక శిల్పాలను ఆయన రూపొందించారు. విశ్వకర్మ జయంతి అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది శ్రమకు, స ృజనాత్మకతకు ఉన్న విలువను గుర్తు చేసే ఒక ఆదర్శం. చేతి వ ృత్తుల కళాకారులు, ఇంజనీర్లు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు వంటి వారందరికీ విశ్వకర్మ సూార్తేని ఇస్తారు. శిల్పకళ, లోహ పనులు, వడ్రంగం వంటి వివిధ వృత్తులలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరి వెనుక ఉన్న ప్రేరణ విశ్వకర్మ. కష్టపడే తత్వం, పట్టుదల, మరియు నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ ద్వారా మనం నేర్చుకోవచ్చని అడిషనల్ ఎస్పీ తెలియజేశారు.

## ఏ కోడూరులో పారిశుధ్య పనులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబరు 17: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న అయ్యవారి కోడూరు గ్రామంలో బుధవారం పారిశుధ్య పనులను చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యదర్శి భార్గవి ఆధ్వర్యంలో హరిత రాయబారులు గ్రామంలో డ్రైనేజీ పనులను చేపట్టారు. చెన్నకేశవ నగర్ లోని ప్రాంతాలలో డ్రైనేజీలో పేరుకొని పోయిన పూడికను ఎత్తి వేయించారు. గ్రామంలో బోరుకు సంబంధించి మోటారు చెడిపోవడం వల్ల నీటి ఎద్దడి. ఏర్పడింది. గ్రామపంచాయతీ సర్పంచ్ జ్ఞానాభరణం ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల నుండి బోర్ మెకానిక్ ను రప్పించి దానికి మరమ్మతులు చేసే పనులను చేపడుతున్నామని కార్యదర్శి భార్గవి తెలిపారు. గ్రామంలో సమస్యలు తలెత్తినప్పుడు పంచాయతి ఎన్నికల ద ృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి భార్గవి వివరించారు. **మొరాయించిన డిజిటల్ కంప్యూటర్ సిస్టం** ఏ కోడూరు గ్రామ సచివాలయంలో డిజిటల్ కంప్యూటర్ సిస్టం మొ రాయించి మొండికేసింది. ప్రతి పనికి ప్రస్తుతం ఆన్లైన్ పద్ధతులకు ప్రజలను అలవాటు చేసింది. వారం రోజులుగా కంప్యూటర్ చెడిపోవడంతో సచివాలయం ద్వారా ఏ పనులు జరగకపోవడంతో ప్రజలు సచివాలయానికి వచ్చి వెనుదిరిగి పోతూ ఉన్నారు. కంప్యూటర్ చెడిపోయి వారం రోజుల పైబడిన ఉన్నతాధికారులు మండల పరిషత్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మోడల్ స్కూల్లో అధునాతన పాల్ లాబ్



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపి మోడల్ స్కూల్లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పర్సనలైజ్డ్ అడాప్టివ్ లర్నింగ్ ల్యాబ్ ను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తమ నేర్చుకునే శైలికి, సామర్థ్యాలకు అనుగుణంగా, తాము కోరిన వేగంతో చదువుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ ల్యాబ్ లో 30 అధునాతన కాసాగేరేషన్ గల టాబ్ లు, హెడ్‌ఫోన్లు విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు.ఈ ల్యాబ్ 6వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం వంటి ప్రధాన విషయాలను వ్యక్తిగత అభిరుచులకు తగ్గట్లుగా సులభతరంగా నేర్చుకోవచ్చు అన్నారు.పాల్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు వ్యక్తిగతంగా నిర్దేశిత మార్గాల్లో అభ్యాసం, వీడియో పాఠాలు, తక్షణ ఫీడ్‌బ్యాక్ లాంటి శిక్షణ అందుతుందని తెలిపారు. పాల్ ల్యాబ్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, బాగా నేర్చుకునే అవకాశాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.



## సురవరం బాటలో నడవడమే ఆయనకు పార్టీ శ్రేణులు ఇచ్చే నిజమైన నివాళి.

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ. నంద్యాలలో ఘనంగా సురవరం సంస్మరణ సభ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. సురవరం బాటలో నడవడమే ఆయనకు పార్టీ శ్రేణులు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని నేషనల్ పీజీ కళాశాలలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఘనంగా జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక ృద్దీన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, సాగునీటి సాధన సమితి వ్యవస్థాపకులు బొజ్జా దశరథరామిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, భగత్ సింగ్ గ్రంథాలయ చైర్మన్ శంకరయ్య, మైనార్టీ నాయకులు అబ్దుల్ సమద్, జేఏసీ నాయకులు అబూలైస్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు షణ్ముఖరావు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, ఎస్డిపిఐ జిల్లా కార్యదర్శి ఏజాస్, ఏఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి పులికొండన్న, ఏఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబం మొదటి నుండి ఉద్యమబాటలో ఉందని, వారి పెదనాన్న సురవరం ప్రతాపరెడ్డి సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. దేశ రాజకీయాల్ని ఔపోసన పట్టిన వ్యక్తి అని ఆమె కొనియాడారు. సీపీఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఉన్న సమయంలో యువజన, విద్యార్థి సంఘాలను తీర్చిదిద్దేందుకు తీవ్రంగా క ృషి చేశారన్నారు. 15% మహిళలు ఉండేలా ఆయన అప్పటిలోనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులను ఉద్యమంలోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా క ృషి చేశారన్నారు. యూపీఏ 1 ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకాన్ని తీసుకొచ్చేందుకు క ృషి చేశారన్నారు దేశ రాజకీయాలపై స్పష్టమైన అవగాహన ఉన్న నాయకుడని పేర్కొన్నారు. కేంద్రం ఎన్నికల సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుందని ఆమె ఆరోపించారు. స్వతంత్ర ప్రతిపత్తిని వదిలేసి పాలకపక్షాలకు ఊడిగం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బిజెపి నేడు అన్ని వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలపై ప్రతీకార చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప జాతీయ నాయకుడని కొనియాడారు. చిన్నతనంలోనే విద్యార్థి నాయకుడిగా ఎదిగి యూనివర్సిటీలో జరిగే దౌర్జన్యాలను వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడంలో ఆయన అప్పట్లోనే పోరాటం చేశారన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడతారని, చిన్న సమస్యలు ఉన్న ఎలుగెత్తి చాటే గొప్ప స్వభావం కమ్యూనిస్టులదన్నారు. నల్లగొండ ఎంపీగా ఉన్న సమయంలో తాను సురవరం సుధాకర్ రెడ్డితో మాట్లాడడం జరిగిందని ఆయన గుర్తు చేసుకున్నారు. సాగునిటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామ్ రెడ్డి మాట్లాడుతూ యువతను కమ్యూనిస్ట్ పార్టీలో చేర్చుకుని పార్టీ బలోపేతానికి క ృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రమేష్ బాబు, భార్గవ్, టిడిపి సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్. పిచ్చయ్య, కళాకారులు శివయ్య పాల్గొన్నారు.



## పార్టీ ఆఫీసులో పుట్టినరోజు వేడుకలు..



కోసిగి, సెప్టెంబర్ - 16 (పల్లెవెలుగు): బిజెపి ఆఫీసులో పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కోసిగి బిజెపి మండల అధ్యక్షుడు పెండేకల్ చిన్న రాముడు మాట్లాడుతూ దేశానికి నరేంద్ర మోడీ ఎన్నో కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టాడని దేశానికి తన ఎంతో అవసరమని అలాగే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కురువ మారెన ఉపాధ్యక్షుడు పెద్దకడబూరు మండల అధ్యక్షురాలు మేరీ మాత కామవరం వెంకట్ రెడ్డి కడ దొడ్డి ఈరమ్మ చింతకుంట అంపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలపై గత వైసీపీ పాలనలోని పి. పి జీవోనే, సీఎం చంద్రబాబు కొత్తగా చేసిందేమిలేదు.





**పనిలేని వైసీపీ నాయకులు, కొందరు రౌడీ వెదవలు మెడికల్ కళాశాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఆధునిక వైద్యం పేదలకు అందాలన్నదే పీఎం మోడీ, సీఎం చంద్రబాబు లక్ష్యం. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు చదువకూడదనే వైసీపీ పీజుల మోత జీవో . మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. దేశ వ్యాప్తంగా మహిళల కోసం లక్ష మెడికల్ క్యాంపులు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .**

పల్లె వెలుగు నంద్యాల. రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాల పై గత వైసీపీ పాలనలోని ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్య పి పి జీవో నే అమలు చేస్తున్నారని, కొత్త గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి మార్పులు చేయలేదని, రాష్ట్రంలో పనీ పాట లేని వైసీపీ నాయకులు, కొందరు రౌడీ వెధవలు మెడికల్ కళాశాలపై అడ్డదిడ్డంగా మొరుగుతుంటే తాను డాక్టర్ గా ప్రజలకు వాస్తవాలు చెప్పాల్చి వస్తుందని, వైసీపీ అవాస్థవ ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని, మహిళల ఆరోగ్యం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో దేశ వ్యాప్తంగా లక్ష ఉచిత మెడికల్ క్యాంపులు జరుగుతున్నాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా పలు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అతిథిగా పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆకాశంలో సగం, అవకాశంలో సగం మహిళలు అన్న నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, అభివృద్ధిలో మహిళలకు పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడులు పెద్ద పీఠ వేస్తున్నారని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని, మహిళా చైతన్యంతోనే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని నమ్మిన నేతలు పీఎం మోడీ, సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, అది జీరి?ంచుకోలేని వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలలపై పడి అవాస్థవ ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం రూ. 8,500 వేల కోట్లు మంజూరు చేసిందని, గత వైసీపీ జగన్ పాలనలో కేవలం రూ. 1400 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్ని పనులు అసంపూర్తిగా మిగిలించిందని, సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యేక చొరవతో గత వైసీపీ ప్రభుత్వ జీవో ప్రకారంమే ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలల పూర్తికి కృషి చేస్తున్నారని, అది ఓర్వలేని వైసీపీ తప్పుడు ప్రచారం మెడికల్ కళాశాలలపై చేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. రెండు రోజుల క్రితం నంద్యాల వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్ రెడ్డి నంద్యాల మెడికల్ కళాశాల గురించి మాట్లాడారనీ, వాస్తవాలు మాట్లాడింటే బాగుండేదని, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఎక్కడా అని ఆమె రవిని ప్రశ్నించారు. మరొక వైసీపీ రౌడీ వెదవ మీ జోబుల్లోంచి ఇచ్చారా, ఎవడబ్బ సొమ్ము మెడికల్ కళాశాలలకు ఇచ్చారని నోటికొచ్చినట్లు మాట్లాడడంపై బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 8,500 కోట్లు 17 మెడికల్ కళాశాలలకు ఇస్తే పనులు చేయకుండా మళ్ళీ మీరే నోరుపారేసుకోవడం ఏంటని వైసీపీ నాయకులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిలధీశారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం కు కూడా వైసీపీ నాయకులకు తేడా తెలియదు. రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు పూర్తి చేసేందుకు వైసీపీ కీ ఇదేళ్ళు పట్టింది. అవి కూడా అసంపూర్తిగానే వదిలేసి వెళ్లి పోయారు. మెడికల్ కళాశాలలు త్వరగా పూర్తి చేసి పేద విద్యార్థుల వైద్య విద్య, పేద రోగులకు అత్యాధునిక వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల అని ఎందుకు వచ్చింది రవి , మీ తప్పుడు నిర?యాలపై ఇక్కడి రైతులు హైకోర్టుకు వెళ్ళితే ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం అంటే కుదరదు అని కోర్టుకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అని చెప్పి అనుమతి తెచ్చుకుంది అందరికీ తెలుసన్నారు. 2023 లో 108 జీవో లో ఏముందో వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు పీజు చెల్లించే పరిస్థితి ఈ 108 జీవో లో ఉందా అని ఎంపీ బైరెడ్డి శబరి నిలధీశారు. క్యాటగిరి బి. సి. లో రూ. 65 లక్షలు, కోటి రూపాయలు ఎందుకు నిర?యించారని ఈ అధిక ఫీజు పేద విద్యార్థులు చెల్లించి వైద్య విద్య నేర్చుకోగలరా వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన ఉందని, ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభ సూపర్ గా విజయవంతం నిదర్శనం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి.



మహానంది పల్లె, వెలుగు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గాజులపల్లె గ్రామంలో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల పరిసరాలలో నీటి నిల్వలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా కేసులు ఎక్కడ నమోదు కాలేదన్నారు. వైరల్ ఫీవర్లు టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి అన్నారు. సీజన్ మార్పులతో వచ్చే వ్యాధులు దరిదాపులకు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసుకోవాలని తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబులుతాయన్నారు. పనికి రాని టైర్లు, బకెట్లలో, ఖాళీ కొబ్బరి బొండాలలో నీళ్లు నిల్వ ఉంచకూడదన్నారు. ఖాళీ చేసి పనికి రాని వస్తువులను పడేయలని, కూలరులో ఉన్న నీళ్లను తీసివేసి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తినే ఆహారం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరికైనా సీజన్ వ్యాధులు ప్రభలుతే, వెంటనే ఏఎన్ఎం లకు గాని ఆశా కార్యకర్తలకుగాని తెలియజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు రక్త పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా సీజనల్ వ్యాధులకు గురైతే వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందరరేగా స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 19వ తేదీన మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 25వ తేదీన గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సెంటర్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు పిల్లలకు ఉచితంగా వైద్యం చేయడం జరుగుతుందని, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ తదితర వాటికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరికైనా నిర్ధారణ అయితే వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. గాజులపల్లి గ్రామ పరిధిలోని ప్రజలందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉద్యమాలకు సిద్ధంగా ఉండండి..

### ఎస్ టియూ రాష్ట ఉపాధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు పిలుపు..

కోసిగి, సెప్టెంబర్ – 16 (పల్లెవెలుగు): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికపరమైన డిమాండ్ల సాధన కొరకు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఎస్ టియూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థికపరమైన అంశాల హామీ అమలు విషయంలో వంచనకు గురి చేయవద్దని, ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సభ్యత్వాల స్వీకరణ – సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా కోసిగి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలు తెలుసుకొని ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారుగత ప్రభుత్వం వలె నేటి ప్రభుత్వం కూడా ఉద్యోగ ఉపాధ్యాయులను మోసపుచ్చుతోందని, సంవత్సరం క్రితం ఎన్నికల సందరరేగా ఇచ్చిన ఎంప్లాయ్ వెలేర్ స్కీమ్స్ అమలు చేయలేదని, 12వ పిఆర్సి అమలు ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యం జరిగిందని కానీ మధ్యంతర భృతి ప్రకటననే చేయలేదని, ఇప్పటికి నాలుగు డిఏలు ఉద్యోగులకు ఈ ప్రభుత్వం బకాయి ఉందని, 20 వేల కోట్లకు పైగా బకాయిలు ఇంకను చెల్లించవలసి ఉందని, కానీ ఎటువంటి ఆశాజనకమైన పరిస్థితులు పాలక పక్షం వైపు నుంచి కనిపించడం లేదని కాబట్టి అక్టోబర్ నెలలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాల సాధనకై ఉద్యమ కార్యాచరణ కు దిగుతామని అందరూ సిద్ధంగా ఉండాలని ఈ సందరరేగా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మరోవైపు అసంబద్ధ తిరోగమన విధానాలతో విద్యా రంగానికి నష్టం వాటిల్లుతుందని మూల్యాంకన విధానాన్ని సవరించాలని, ప్రశ్నాపత్రాల రూపకల్పనలో ప్రామాణికత పాటించలేదని ఆయన అభిప్రాయపడ్డారు. డీఎస్సీ 2025 ద్వారా అన్ని ఖాళీలు భర్తీ చేసి బదిలీ పొందిన ప్రతి ఉపాధ్యాయుడికి రిలీవర్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యూ నాయకులు బసవరాజు, ప్రసన్నరాజు, అడివన్న, చంద్రశేఖర్, రామచంద్ర, రంగస్వామి, నరసప్ప, శేఖర్, లక్ష్మణ్, చిన్న తిమ్మన్న, రసీదు, మునుస్వామి పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి అశేష స్పందన


**మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం.**

**రక్తదానం చేసిన బిజెపి నాయకులు వెల్లాల మధుసూదన్ శర్మ.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 17 భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందరరేగా బుధవారం ఆదోని పట్టణములోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. దాదాపు 80మంది సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే పివి పార్థసారథి చరవాణి ద్వారా మీడియాతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఈరోజు నేను ఇచ్చిన పిలుపు మేరకు నా నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున మోడీ జన్మదిన వేడుకల్లో పాల్గొనడమే కాకుండా స్వఛరేద రక్తదాన శిబిరములో పాల్గొని విజయవంతం చేసినందుకు ఆదోని భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపుకుంటున్నానని పార్థసారథి చరవాణి మీడియా తెలిపారు. ఈ కార్యక్రమములో కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష?, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ శ్రీమతి సావిత్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, ఆదోని కన్వీనర్ శ్రీరాములు, కో కన్వీనర్ నాగరాజు గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ లు శ్రీమతి లలితమ్మ, చిన్న, ఎవి సురేష్, జనసేన నాయకులు పులిరాజు, బిజెపి మండల అధ్యక్షులు ఉషారాజు, మహదేవ, సౌత్ జోన్ బిజెపి ప్రధాన కార్యదర్శి పగడాల రవికిరణ్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా రైతు సేవ కేంద్రం తనకి



దొర్నిపాడు సెప్టెంబర్ 17 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు రైతు సేవ కేంద్రాన్ని బుధవారంజిల్లా వ్యవసాయ అధికారి శ్రీ మద్దిలేటి ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు, ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూతనిఖీల్లో భాగంగా ఈ పంట నమోదును పరిశీలించి, ఈ పంట నమోదు ను త్వరితగతిన పూర్తి చేయాలనిరైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించినట్లు ఆమె తెలిపారుఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ ,రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పీఎం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బ్రెడ్లు, పండ్లు పంపిణీ



హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్17స్థానిక మండలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకను బిజెపి నాయకులు, కూటమి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో బిజెపి మండల అధ్యక్షురాలు ఈ. సుధా,కూటమి నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిదానంద మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడని ఈయన ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారం చేపట్టి ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ భారతదేశం దిన దిన అభివృద్ధి చెందుతూ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద దేశంగా వెలుగందుతుందంటే దీనికి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వమే నిదర్శనం అని ఈ సందరరేగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ తిప్పయ్య, జనసేన కన్వీనర్ అశోక్ , వీరేష్ వలి భాషా, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ రామలింగ,మండల ప్రధాన కార్యదర్శి ఉల్లిగన్న, శివ రాజ్ కుమార్, బసవ, జై గౌడ్, రాముడు, దేవప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం

**మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాల భిక్షాటన.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 17 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను చేయాలన్న ప్రభుత్వం నిర?యాన్ని వ్యతిరేకిస్తూ ఆదోని పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బిక్షాటన చేశారు మున్సిపల్ మెయిన్ రోడ్ లో అర్ధనగ్నంగా రోడ్డుపై పాదాచార్లను దుకాణదారుల నుండి బిక్షాటన చేశారు ఈ సందరరేగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి శశిధర్ మాట్లాడారు ప్రభుత్వ ధనంతో నిర్మించిన కళాశాలను నిర్వహణ కోసం ప్రైవేటుకు అప్పజెప్పడం ప్రభుత్వానికి తగదు అన్నారు 60శాతం కళాశాల నిర్మాణం జరిగిందని కొంతవరకు నిధులు కేటాయిస్తే పెండింగ్ పనులు పూర్తిచేసి ప్రభుత్వం ప్రారంభిస్తే సరిపోతుందన్నారు అలా కాకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పితే మెరుగైన వైద్యము పేదలకు అందని పరిస్థితి అన్నారు ఇప్పటికే వంద కిలోమీటర్లు దూరం ఉన్న కర్నూలుకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు మెరుగైన ప్రభుత్వ వైద్యం కావాలంటే కర్నూలు జనరల్ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు కళాశాల నిర్మాణం పూర్తయితే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి స్థాయి పెరిగి ప్రొఫెసర్లు వైద్యులు ఇక్కడికి వస్తారన్నారు ప్రభుత్వమే కళాశాలను నిర్మాణ చేసి త్వరలోనే ప్రారంభించాలన్నారు ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజాహాగ్రానికి కురికాక తప్పదు అన్నారు.

## ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు..



కోసిగి, సెప్టెంబర్ – 16 (పల్లెవెలుగు): మండల కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం లో బుధవారం విశ్వకర్మ కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో స్వామివారికి అన్ని రకాల నైవేద్యాలు, రకరకాల పండ్లతో ప్రసాదాల సమర్పించి అనంతరం రకరకాల పూలతో స్వామివారిని అందంగా అలంకరించి స్వామివారు విగ్రహాన్ని గ్రామం అంతా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కుల సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## ఆదోని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఆదూరి విజయ్ కృష్ణ



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 17 కళాశాల వయసు నుంచే ఏబీవీపీ విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ప్రజా, విద్యార్థి సేవా మార్గాన్ని ఎంచుకున్న ఆయన, గత రెండు దశాబ్దాలుగా ఆదోని, కర్నూలు జిల్లాలో వివిధ క్షేత్రాలు మరియు భారతీయ జనతా పార్టీని బలపరచడంలో విశేష కృషి చేశారు. ఈ పదవి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి సిఫారసు ద్వారా, తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ మద్దతు తో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మరియు సహకార శాఖ వారు ఆదోని మార్కెట్ యార్డ్ కు వైస్ చైర్మన్ గా ఆదూరి విజయ్ కృష? ను నియమించారు . 2006లో ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా తన విద్యార్థి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆదూరి విజయ్ కృష?, 2009, 2019లో బిజెపి అభ్యర్థుల విజయానికి పనిచేశారు. 2014లో మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసారు, బిజెపి కర్నూలు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులుగా, బిజెపి ఆదోని పట్టణ ప్రధాన కార్యదర్శి, బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి, ఆదోని రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ వంటి పదవుల్లో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. రైతుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంశాల్లో నిబద్ధత, యువతను సంఘటితం చేయడంలో ఆయన చేసిన కృషి విశేషంగా నిలిచింది. 2024లో డాక్టర్ పార్థసారథి తో కలిసి ఆదోనిలో బిజెపి విజయానికి తన కేటాయించిన వార్డుల్లో పునాది వేసిన విజయ్ కృష?, పార్టీ బలపరచడంలో విశేష గుర్తింపు పొందారు. ఆదూరి విజయ్ కృష? ఎన్నిక కేవలం రాజకీయ విజయమే కాకుండా, ఆయన దీరకాలిక ఉద్యమ యాత్రకు దక్కిన గౌరవంగా భావించబడుతోంది. ఈ సందరరేగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ఆదూరి విజయ్ కృష? మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌కు సంబంధించిన సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తామని. రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, రైతులకు ఊరట కలిగించే విధానాలను తీసుకొస్తామన్నారు. మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపి, అవినీతి రహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు నిరంతరం పనిచేస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ గా నన్ను మరియు నాతోపాటుగా నలుగురు బిజెపి నాయకులను డైరెక్టర్లుగా నియమించిన సందరరేగా వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలుగుదేశం, జనసేన పార్టీ నుండి ఎంపిక కాబడిన నూతన సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# కడమల కాలువలో పొలం పిలుస్తోంది

## వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17 :** వరిలో సస్యరక్షణలు చేపట్టాలని వ్యవసాయాధికారి పవన్ కుమార్ రైతులకు సూచించారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సాగుచేసిన పంటలు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం వరి పంట పిలక నుండి ఈయన దశలో ఉన్నందున ఆకు ముడత కాండం తొలుచు పురుగు ఆశించిందని రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టి పురుగు ఉధ ృతిని నివారించాలని రైతులను కోరారు. పురుగు ఉధ ృతిని గమనించి దీపపు ఎరలు సోలార్ దీపపు ఎరా లేదా లింగాకర్షక బుట్టలు అమర్చుకోవాలని తెలిపారు. ఎర్రలతో పురుగులు బుట్టలో పడిపోతాయని పేర్కొన్నారు. పిలక దశలో ఎకరాకు మూడు లింగార్షక బుట్టలు పెట్టి అందులో వారానికి 25 నుంచి 30 పురుగులు పడినప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రారంభపు దశలోనే కార్బోహ్యూరాన్ మూడు జి గుళికలు లేదా పిప్రోపిల్ గుళికలు చల్లాలని తెలిపారు. 15 రోజుల పిలక దశలోనైతే ఎకరాకు కార్బో ఫిరాన్ 3జి గుళికలు 10 కిలోలు చల్లాలని, లేదా కార్టాఫెడ్రా క్లోరైడ్, ఫ్రిఫోనిల్ గుళికలను ఇసుకలో కలిపి చల్లాలని పేర్కొన్నారు చిరు పొట్ట దశలో పురుగు ఉన్నట్లయితే కార్ టాప్ హైడ్లో క్లోరైడ్, లేదా క్లోరంట్రా నిలిప్రోల్ ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు వరి ప్రధాన పంటలో ఎరువులను మోతాదుకు మించి వాడరాదని ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం,32 కిలోల పోటాష్ లను ఇచ్చే ఎరువులను వేసుకోవాలని తెలిపారు. అలాగే నానో యూరియా మరియు నానో డి ఏ పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని ఏవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య, నాగార్జున రెడ్డి తో పాటు రైతు సోదరులు పాల్గొన్నారు.

## పత్రికలు చదవడం వల్ల విద్యార్థులలో విజ్ఞానం పెంపొందుతుంది...... ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరావు.



**రుద్రవరం.పల్లె వెలుగు :** విద్యార్థులు వివిధ పత్రికలు చదవడం వల్ల విజ్ఞానం పెంపొందుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరంఏపీ మోడల్ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తో హిందూ పత్రికను చదివించారు. రాష్ట్ర సమగ్ర శిక్ష అధ్యర్యంలో జే.డీ తెహర్ సుల్తానా సహకరం తో జిల్లా అధికారులు , మండల అధికారుల చొరవతో, తెలుగు, ఇంగ్లీషు ఉపాధ్యాయుల మార్గనిర్దేశంలో ,ఇంగ్లీషు వార్తల అంశాలను చదివి, దేశీయ మరియు అంతర్జాతీయ సంఘటనలపై అవగాహన పెంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు నేటి ముఖ్యమైన వార్తలను చదివి, ముఖ్యమైన పదాలను గుర్తించి, వాటిపై చర్చించి, చదవడం ద్వారా జ్ఞానం మరియు భాషా నైపుణ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులలో హిందూ పేపర్ చదవడంపై ఆసక్తిని పెంపొందించేలా ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉపాధ్యాయుల సూచనలకు విద్యార్థులు మంచి ప్రతిస్పందనను ఇచ్చారన్నారు. భవిష్యత్తులో కూడా వార్తాపత్రిక చదువు కార్యకలాపాలను ప్రోత్సహించి, జ్ఞానాన్ని పెంచేందుకు కృషి చేస్తామనీ అన్నారు. ఉపాధ్యయ బ ృందం సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్యమే కుటుంబ సంక్షేమం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి.



**రుద్రవరం.పల్లె వెలుగు :** ఇంటి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం శక్తివంతంగా ఆనందంగా విరాజిల్లుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమర్నాథ్ రెడ్డి మరియు డాక్టర్ నాగ శ్రీజా రెడ్డి అన్నారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్, కార్యక్రమం క్రింద దేశవ్యాప్తంగా ఈనెల 17వ తారీకు నుంచి అక్టోబర్ నెల రెండవ తారీకు వరకు వైద్య మరియు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్న సందరరేగా బుధవారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం సిహెచ్ఓ అంగన్వాడీ టీచర్లు మరియు ఆశా వర్కర్లకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 18 వ తారీఖున, మందలూరు 19వ తారీఖున మరియు చిత్రేనిపల్లె ,ముత్తలూరు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో అక్టోబర్ నెల 1 తారీఖున మహిళలకు సంబంధించి వైద్య పరీక్షలు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి స్వస్థత అంశాల గురించి అవగాహన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కాబట్టి కిశోర బాలికలు మరియు మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు .ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు మరియు హెల్త్ సూపర్వైజర్స్ రసూల్,మల్లీశ్వరి పాల్గొన్నారు.

## మృతి చెందిన మారుతికి (కోతి )అంత్యక్రియలు



**దొర్నిపాడు సెప్టెంబర్ 17 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో బుధవారం భగవత్ స్వరూపంగా భావించే ఆంజనేయుని ప్రతిరూపమైన మారుతి( కోతి) మ ృతి చెందడంతో మానవత్వం చాటుకుంటూ దోర్నాల శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా డప్పు వాయిద్యాలతోయువకులు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు, ఈ సందరరేగా శ్రీధర్ శర్మ మాట్లాడుతూ మనసులు చనిపోతే వారి రక్తసంబంధీకులు బంధువులు చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహిస్తారు, కానీ ఎవరూ లేని మూగజీవులు చనిపోయినప్పుడు కూడా అదే మానవత్వంతో అంత్యక్రియలు నిర్వహిస్తే వాటి ఆత్మకు శాంతి చేకూరి మనకు పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు అంత్యక్రియలో యువకులు ప్రజలు పాల్గొన్నారు

## క్షేత్ర సహాయకుల మండల అధ్యక్షునిగా రామ గోపాల్ ఎన్నిక.



**రుద్రవరం. పల్లె వెలుగు:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల మండల అధ్యక్షునిగా రామ గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయ ఆవరణంలో క్షేత్ర సహాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మండలంలోని ఆయా పంచాయతీలలో క్షేత్ర సహాయకులుగా ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న పలువురు క్షేత్ర సహాయకులు మండల అధ్యక్షునిగా చిలకలూరు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న రామగోపాల్ ను మండల అధ్యక్షునిగా , ఉపాధ్యక్షునిగా చిత్తరేనిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని క్షేత్ర సహాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ విద్యార్థుల రక్తదాన శిబిరం

**ప్రధాని మోడీ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహణ**

**ప్రారంభించిన గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి**

**యువత రక్తదానానికి ముందుకు రావాలి: డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల ప్రతినిధి:: సెప్టెంబర్ 17 (పల్లె వెలుగు)** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందరరేగా బుధవారం శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ సెంటర్ విద్యార్థుల ఆధ్వర్యంలో, విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ప్రారంభించారు. ఇరవై అయిదు మంది రక్త దానం చేశారు. మరో ఇరవై అయిదు మంది అవసరమైనప్పుడు వచ్చి ఇవ్వడానికి పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ సందరరేగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినోత్సవం సందరరేగా రక్తదాన శిబిర సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. రక్తదాన శిబిరాల ద్వారా ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. గురు రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ విద్యార్థులు సంవత్సరంలో వివిధ సందరాలేలో రక్తదాన శిబిరాలలో రక్తదానం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నంద్యాలలో అన్ని రకాల స్పెషాలిటీ,సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రభుత్వ రంగంలో,ప్రైవేటు రంగంలో అందిస్తున్న నేపథ్యంలో నిత్యం చాలా మంది రోగులకు రక్తం ఇవ్వవలసిన అవసరం ఏర్పడుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు కోచింగ్ సెంటర్ ఏ.వో. సాయి శ్రీధర్,శ్రీ గురురాజా స్కూలు కోఆర్డినేటర్ రామలింగం, ఆది కేశవరెడ్డి,రక్తదాన శిబిరాల నిర్వాహకుడు దాదా,విజయ బ్లడ్ బ్యాంక్ ఉద్యోగులు శిరీషా, భరత్, శివ క ృష? పాల్గొన్నారు.



## నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో వినతి .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ ఈరోజు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగినటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ శబరి మేడం కి కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందరరేగా సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్ శానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రసాద్, చెన్నయ్య లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు ఉన్నాయని వాటిని వెంటనే ఇప్పించాలని అలాగే సెక్యూరిటీ గార్డ్స్ కూడా పెండింగ్ వేతనాలు ఉన్నాయని వాటిని వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లతో అలాగే జిల్లా కలెక్టర్ సూపర్డెంట్ తో మాట్లాడి వెంటనే ఇప్పించి కార్మికులను ఆదుకోవాలని, అలాగే కార్మికులకు పిఎఫ్ సమస్య చాలా తీవ్రంగా ఉందని పిఎఫ్ సమస్యను పరిష్కరించాలని, అలాగే యాజమాన్యం ఈనెలగానెల వేతనాలు ఇచ్చేలాగా చర్యలు తీసుకోవాలని, అలాగే కార్మికులపై అధికారులు కాంట్రాక్టర్లు వేధింపులు ఆపాలని మహిళా సెక్యూరిటీ గార్లకు డ్రస్సు మార్చుకొనుటకు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు గురు స్వామి, చెన్నయ్య, కిరణ్, సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు చెన్నయ్య, ఆది, రమణ హైమావతి, చంద్రకళ, మహేశ్వరి లతోపాటు సెక్యూరిటీ శానిటేషన్ కార్మికులు అందరూ పాల్గొన్నారు.

## జనసేన నాయకులు భవనాసి వాసు వారి కుమారుడు భవనాసి ధీరజ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా..

**నంద్యాల ప్రతినిధి:: సెప్టెంబర్ 17 (పల్లె వెలుగు)** స్థానిక నంద్యాల పట్టణంలో జనసేన నాయకులు భవనాశి వాసు, వారి కుమారుడు భవనాసి ధీరజ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా, వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి కూటమి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కేక్ కటింగ్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని, సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మా నాయకుడు పవన్ కళ్యాణ్ కు ఇష్టమైన నాయకుడు నరేంద్ర మోడీ అని తెలిపారు. ఎంతమంది ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ముందుకు వెళ్లే నైజం నరేంద్ర మోడీదని తెలిపారు. మన కుటుంబమే తన కుటుంబంగా భావిస్తూ వసుదైక కుటుంబాన్ని నిర్మిస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని భవనాసి ధీరజ్ తెలిపారు. ఇది శ్రామిక, కర్షక, రైతు ప్రభుత్వం అని.. ఈ కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగి వెంకటేశ్వర్లు, దండు మురళీక ృష?, మారాసు గురుబాబు, కిషోర్ నాయుడు, జనసేన రాము, జన సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మోడీజీ 75వ జన్మదిన సందర్భంగా 78 మందితో రక్తదానం



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 17** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందరరేగా ఆదోని శాసనసభ్యులు డా.పార్థసారథి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర బిజెపి మరియు బిజెవైయం ఆధ్వర్యంలో మోడీ జీ 75వ జన్మదిన సందరరేగా 78 మందితో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ నెల 17వ తేదీ మోడీ గారి జన్మదిన నుండి అక్టోబర్ 02వ తేది వరకు సేవా పక్షోత్సవంలో భాగంగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామక ృష?, రజక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సావిత్రి, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, బిజెపి రాష్ట్ర నాయకులు విట్టా రమేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్,అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు, కో-కన్వీనర్ నాగరాజ్ గౌడ్, చంద్రన్న, గోవిందు రావు, మహాదేవ, తోవి నాగార్జున, ఉష రాజ్, అంజయ్,వినీత గుప్తా, భాగ్య లక్ష్మి, శివ, నరసింహ, ఈశ్వర్, రవి శంకర్, నాగరాజ్, కాశి, చంద్ర, భీమా, యువరాజ్, మహేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలి

**పి పి పి విధానాన్ని రద్దు చేయాలి.**

**ప్రభుత్వ మెడికల్ వైద్య కళాశాలను ప్రైవేటుకరణ ఆపాలి డి ఎస్ ఎఫ్, పిడిఎస్ఓ డిమాండ్.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 17** ఈ కార్యక్రమం ఉద్దేశించి పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ వైద్య కళాశాలలను ప్రజలకు సరైన వైద్యం విద్యార్థులకు సరైన విద్య అందుతుందనే ఉద్దేశంతో గత వైఎస్ఆర్సిపి అయంలో లో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థులుకు, ప్రజలకు అన్యాయం చేస్తూ పి పి పి పద్ధతిలో కొనసాగిస్తామని క్యాబినెట్ మీటింగ్ లో నిర?యం తీసుకున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రజలు విద్యార్థులను ద ృష్టిలో ఉంచుకొని 2020 సంవత్సరంలో ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మించడానికి అప్పటి వైద్య శాఖ మంత్రి అల్లా నాని పలుచోట్ల స్థల పరిశీలన చేసి చివరికి అరెకల్ గ్రామం వద్ద మెడికల్ కాలేజ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు జాతీయ రహదారి167 పక్కన 48.44 ఎకరాల స్థలంలో 475 కోట్ల ప్రతిపాదనతో 40 పడకలతో ఆసుపత్రి, 100 సీట్లతో మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ మరియు హాస్టల్ కొరకు 2021 లో వర్చువల్ పద్ధతి నిర్వహించడం జరిగింది. దీనిని ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య మెడికల్ కళాశాలను కొనసాగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ డివిజన్ కార్యదర్శి శివ పట్టణ కార్యదర్శి రాజేష్ డి ఎస్ ఎఫ్ ముఖ్య నాయకులు వినోద్ నరసింహులు ఇస్మాయిల్ రామక ృష? కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరులో ఎన్ సి డి సి డి రాష్ట్ర జెడి దేవసాగర్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17 :** ఎన్సిడి సిడి ప్రోగ్రాం కు సంబంధించి రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ దేవసాగర్ బుధవారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో స్వస్త్ నారి స్వశక్త్ పరివార అభియాన్ క్రింద నిర్వహించిన ప్రోగ్రామ్ ను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ యుక్త వయసు బాలబాలికలు ప్రతినెల హెచ్ బి పరీక్షలు చేయించుకుని అందుకు తగినట్లుగా మందులు వాడాలని అన్నారు. బయట దొరుకుతున్న మందులను వాటికి స్వస్తి చెప్పి, సంబంధిత ఆరోగ్య కేంద్రాల్లోనే పరీక్షలు చేయించుకొని మందులను వాడాలని ఆహారాల్లో ఉప్పు కారాలను తగ్గించుకొని వాడాలన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే అభివ ృద్ధి చెందిన భారత నిర్మాణం సిద్ధమవుతుందన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని జెడి విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా గైనకాలజిస్ట్, చిన్న పిల్లల స్పెషలిస్టులు దివ్య తేజ మానసలతో పాటు స్థానిక వైద్యాధికారులు సవిత భావన రెడ్డి గరవేతులకు స్కానింగ్ రక్తపరీక్షలు క్యాన్సరు రొమ్ము నోటి ద్వారా వ్యాపించే క్యాన్సరు పరీక్షలను నిర్వహించారు చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ వారికి ఆరోగ్య పరీక్షలు టీవీ పరీక్షలు రక్తపోటు డయాబెటిస్ అనీమియా పరీక్షలను నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. క్యాంపులో కిషోర్ బాల బాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గరవేతులకు పోషికాహారానికి సంబంధించిన పాకెట్లను పంపిణీ చేశారు. కంటి వైద్య నిపుణులు షేక్షావలి కంటి పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రా రెడ్డి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు పాల్గొని క్యాంపును పర్యవేక్షించారు. అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. క్యాంపులో వైద్యాధికారులు సవిత భావన రెడ్డి సాధారణ పరీక్షలను నిర్వహించారు. వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంపులో, పీహెచ్ఎన్ లక్ష్మీ దేవమ్మ,హెల్త్ సూపర్వైజర్ రవికుమార్, ఫార్మసిస్టు సుబ్బారావు, వెంకట శివయ్య, ఆరోగ్య కార్యకర్తలు చక్రవర్తి, పుష్పలత, భాగ్య రత్నమ్మ, ఎం ఏ ఎల్ హెచ్ పి లు బాలసుబ్బమ్మ,మనీషా, చరిత,యూసపున్నిసా, రిజ్వాన్ భాష తోపాటు రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు షరీఫ్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్ శిక్షణ



**పాణ్యం, సెప్టెంబర్ 17, పల్లె వెలుగు:**స్వయం సహాయక సంఘాల మహిళలకు విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం పాణ్యం మండల కేంద్రంలోనిమండల మహిళా సమాఖ్య నందు బుధవారం రోజు గ్రామ సంఘం ప్రతినిధులకు విజన్ బిల్డింగ్ పైనమూడు రోజులు శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది.అందులో భాగంగా మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి అన్ని గ్రామాల గ్రామ సంఘాల ఈ శిక్షణ కార్యక్రమానికి శిక్షకులుగా జిల్లా ట్రైనర్లు క ృష?మూర్తి అంబమ్మ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాల్లో ఉన్నటువంటి మహిళల ఆరోగ్యం పై,మహిళల ఆర్థిక అక్షరాస్యత పైఆరోగ్యం మరియు విద్య పైన వ్యవసాయ రంగాలపై మహిళలు ఆర్థిక అభివ ృద్ధి సాధించడంలో వారి కుటుంబాలను, సంఘాలను నడిపించుకోవాలని వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమానికి హాజరైన నంద్యాల ఏరియా కోఆర్డినేటర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యులు తమ నెలసరి సమావేశాల్లో ఈ విషయాలను చర్చించి సభ్యులందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి పుల్లయ్య,ఏపీఎం శ్రీనివాసులు,ఏపీఎం కాశీశ్వరుడు,మరియు సీసీలు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యవంతంగా వెండర్ జోన్లు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నగరపాలక పాలకవర్గం తీసుకున్న తీర్మానానికి అనుగుణంగా వెండర్ జోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో నగరంలోని 127 ప్రాంతాలను రెడ్, గ్రీన్, అంబర్ జోన్లుగా విభజించిన తీర్మానాన్ని కమిటీ ఆమోదించిందన్నారు. కొన్ని ప్రాంతాల్లో వీధి వ్యాపారాలు నిషేధంగా, ఇంకొన్ని ప్రాంతాల్లో పండుగల వంటి ప్రత్యేక సందర్భాల్లో అనుమతించేలా జోన్ల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేని ఇతర ప్రాంతాల్లో గుర్తింపు పొందిన వ్యాపారస్తులను అనుమతించేందుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా అశోక్‌నగర్‌లో 40, బిర్లా కాంపౌండ్‌లో 10 షాపుల ఏర్పాటు, తొలగించిన చిరు వ్యాపారులకు వ్యాపార అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరిన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ వెండర్ జోన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందించాలని కమిటీ నిర?యించిందన్నారు.పీఎం స్వానిధి పథకానికి సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం రుణ పరిమితిని పెంచినట్లు తెలిపారు. తొలి విడత రూ.10 వేలను రూ.15 వేలుగా, రెండో విడత రూ.20 వేలను రూ.25 వేలుగా పెంచారని, మూడో విడత రూ.50 వేలు యథావిధిగా కొనసాగుతుందని వివరించారు. వెండర్ జోన్లలో కొత్త షాపుల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం బాలా భవన్‌లోని మెప్మా కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, సిఎంఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులకై ఉద్యమించాలి

## పట్టణ మహాసభలలో కార్మిక హక్కులకై ఉద్యమించాలని పిలుపునిచ్చిన సిఐటియు పట్టణ కమిటీ.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 17** ఈరోజు ఆదోని పట్టణంలో స్థానిక సుందరయ్య భవన్ నందు సిఐటియు 12వ మహాసభలు మహానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మహాసభల జెండాను సిఐటియు సీనియర్ నాయకులు పి ఈరన్న, ఆవిష్కరించారు. అనంతరం మహాసభల ప్రారంభో ఉపన్యాసం బి రామాంజనేయులు మాట్లాడారు. మహాసభలు అధ్యక్షులుగా తిప్పన్న, వెంకటేశులు, సరోజమ్మ కార్యదర్శి పి ఎస్ గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ మహాసభలను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు. మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ ద్వారా కార్మికులకు రివర్ అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మిక చట్టాలను పకడ్బందీగా బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలని వివిధ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అంగన్వాడీ ఆశ తదితర స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కావున రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులందరరు ఐక్యమత్యంగా తమ హక్కుల రక్షణ కోసం ఈ మహాసభల సందర్భంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయాల యూనియన్ నాయకులు నీలకంఠ , శివ, రంగా, పెద్ద నాగరాజు, ఉరుకుందప్ప కిష్టప్ప, ఆటో హనుమంతు , మనోహర్ రాష్ట్ర రంగాలైన అంగనవాడి ,ఆశ, మున్సిపాలిటీ సోమన్న కృష?మూర్తి. తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజన యువకులకు డ్రైవింగ్ లై సెన్సులు మంజూరు చేసిన ఆర్టీవో.



**ఆత్మకూరు,17,,సెప్టెంబర్, పల్లె వెలుగు,** ఆత్మకూరు మండలంలోని పెచ్చరువు గూడెం, కొట్టాల చెరువు గూడెం గ్రామాలకు చెందిన 60 మంది చెంచులకు ఆత్మకూరు రవాణాశాఖ అధికారి ఏ ఎస్ ఎన్ రెడ్డి డ్రైవింగ్ లైసెన్సులు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారి మీడియా సమావేశంలో మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో ఆటోలు తోలుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్న చెంచు గిరిజన యువకులకు వారికి విద్యార్థులు లేనప్పటికీ గారు ప్రమాదాలకు గురి అయినప్పుడు వారికి బీమా సౌకర్యం లాంటి ప్రభుత్వ నుంచి వచ్చేటువంటి సహాయ సహకారములు లబ్ధి పొందాలంటే కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ అవసరమైనందున వారి ఆధార్ కార్డులు ఆధారంగా దరఖాస్తులు స్వీకరించి డ్రైవింగ్ లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.చెంచుగిరిజన యువకులకు ఉపాధి కోసం ప్రభుత్వం నుండి సబ్సిడీ వాహనములు లభ్యం కావాలన్న డ్రైవింగ్ లైసెన్సులు తప్పని సరి అయినందున వారి శ్రేయస్సు కొరకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు.

# భారతదేశం అభివృద్ధి సాధించడంలో మోదీ కీలక పాత్ర



**మహానంది, పల్లె వెలుగు** భారతదేశం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని బీజేపీ మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మహానందిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శించుకుని ప్రధానమంత్రి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశాన్ని ప్రపంచ దేశాలు తలెత్తుకొని ఇలా చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు.ప్రధానమంత్రి పదవి చేపట్టిన దగ్గర నుంచి భారతదేశం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శివ నరసింహ గౌడ్, జనసేన నాయకులు పెద్ద మురళి, మహేశ్వరయ్య, టిడిపి నాయకులు, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమా మహేశ్వర్ రెడ్డి, కూటమి నేతలు, పాల్గొన్నారు.

# కోసిగిలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు

**- కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు గర్భిణీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ**

**-కోసిగి ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థుల సమక్షంలో ప్రధాని పుట్టినరోజు వేడుకలు**

**- మంత్రాలయం బిజెపి కన్వీనర్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు**



**కోసిగి, సెప్టెంబర్ -16 (పల్లెవెలుగు):** ప్రపంచ దేశాలు మెచ్చుకోదగ్గ నేత ప్రధాని నరేంద్ర మోడీ అని మంత్రాలయం బిజెపి కన్వీనర్ ఎన్.విష?వర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం కోసిగిలో బిజెపి మండల అధ్యక్షులు వీరారెడ్డి , మానస మెడికల్ షాప్ బసవరాజు, రమేష్ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి 75వ పుట్టినరోజు వేడుకలు కోసిగిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కోసిగి రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గరిణీలకు, బాలింతలకు, రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. అలాగే కోసిగిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రాలయం బిజెపి కన్వీనర్ ఎన్. విష?వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశాన్ని ప్రపంచ దేశాలకు తలెత్తుకునేలా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో వ్యాక్సిన్ కనిపెట్టి వేరే దేశాలకు అందించిన ఘనత మన దేశానికే దక్కుతుందని ప్రధాని నరేంద్ర మోది కే సాధ్యమైందన్నారు . వికాసిత్ భారత్ లో భాగంగా 2047 సంవత్సరానికి భారతదేశము అగ్ర దేశాలకు దీటుగా భారతదేశాన్ని తయారు చేయాలని సంకల్పం ప్రధాని మోడీ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం బిజెపి కో కన్వీనర్ ఈరన్న బిజెపి నాయకులు దర్గా మహబూబ్ బాషా, గిరీష్, లక్ష్మన్న, నాగరాజు తదితరులు ఉన్నారు.

# ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక

## కరపత్రం విడుదల చేసిన ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కమిటీ.







**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 17** ఆదోని జిల్లా డిమాండుతో ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద అధ్యక్షతన ఆదోని మెయిన్ రోడ్ లో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి నాయకులు కరపత్రం విడుదల చేయడం జరిగింది. నూర్ అహ్మద్ మాట్లాడుతూ ఆమరణ దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తన ఆత్మబలిదానంతో సాధించిన పొట్టి శ్రీరాములు ఆదర్శంగా తీసుకొని ప్రాణ త్యాగాలు చేసైనా ఆదోని జిల్లా సాధించుకుంటామని ప్రకటించారు. ఈ అసెంబ్లీ సమావేశాలలోనే ఆదోని జిల్లా బిల్లు పాస్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదోని ప్రాంత ఐదు నియోజకవర్గాల నుంచి తనకు ఆదోని జిల్లా పోరాటానికి మద్దతుగా ఫోన్లు వస్తున్నాయని, ఐదు నియోజకవర్గాల్లోని ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి ఆదోని జిల్లా ఉద్యమాన్ని తీసుకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తర్వాత వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు ఆలస్యం చేస్తే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కావడానికి అత్యధిక అర్హత మరియు అవసరం కలిగి ఉన్న ప్రాంతం ఆదోని ప్రాంతమే, మరి ఇలాంటి ప్రాంతాన్ని కాకుండా ఇతర ప్రాంతాలని జిల్లా చేయడం మానవత్వం లోపించిడమే అని విమర్శించారు. రైతులు ,నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు ప్రజల వెనుకబాటుతనానికి ఆర్థికంగా ఆదోని ప్రాంతం కుంగిపోవడానికి పాలకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు,ఊద్యోగ, విద్యార్థి యువజన సంఘాల నాయకులు దళిత,గిరిజన మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మరమ్మత్తు పనుల కోసం ప్రపోజల్:

## ఇఓ అశ్వని కుమార్.



**శిరివెళ్ళ : పల్లె వెలుగు-** యర్రగుంట్ల:- మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గల కుంగిన ప్రధాన రహదారి మరియు గాయత్రి స్కూల్ ఎదురుగా గల వంతెన వద్ద పనుల కోసం ప్రపోజల్ సిద్ధం చేసి పంపినట్లు యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. యర్రగుంట్ల గ్రామంలో ఆర్థిక సంఘం నిధులు ఉన్నాయని వాటిని ఖర్చు చేసి కుంగిన రహదారికి మరమ్మత్తులు పూర్తి చేయాలని వర్క్ ఎస్టిమేషన్ ద్వారా ఎమ్మెల్యే గారికి తెలియజేసినట్లు ఈవో పేర్కొన్నారు. నిధులు విడుదలకు వర్క్ ఆర్డర్ కు అనుమతులు వచ్చిన వెంటనే యర్రగుంట్ల గ్రామం మరియు ఎస్సీ కాలనీ మధ్య కుంగిన రోడ్డుకు మరియు గాయత్రి స్కూల్ ఎదురుగా కల్వర్టు వద్ద పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఈఓ అన్నారు.

# దేశం గొప్పనేతను కోల్పోయింది

## కా. సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో టిడిపి నేత కదిరికోట ఆదెన్న,,,




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యులు కా.సురవరం సుధాకర్ రెడ్డి మరణం తో భారతదేశం గొప్ప పోరాట యోధుడిని కోల్పోయిందని టిడిపి నాయకులు "కదిరికోట ఆదెన్న" పేర్కొన్నారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలో మంజునాథ ఫంక్షన్ హాల్ (తేరు బజారు) నందు సి.పి.ఐ.పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభకు గౌరవ అతిథిగా హాజరై కా.సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో ప్రసంగించారు. కా.సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి పార్థివ దేహాన్ని సందర్శించి ఆయన సేవలను కొనియాడారని గుర్తు చేశారు.




# మహిళ ఆరోగ్యమే పోషణ్ మా లక్ష్యం

## ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత..



**మహానంది, పల్లె వెలుగు** మహిళా ఆరోగ్యమే పోషణ్ మా లక్ష్యం అని ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని ఆయుష్మాన్ భారత్ విలేజ్ హెల్త్ క్లినిక్ యందు పీహెచ్ఎన్ అమినాబి, ఐసీడీఎస్ హెల్త్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ్ మా- స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ. మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం శక్తివంతంగా ఆనందంగా విరాజిల్లుతుందని తెలిపారు. ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషణ్ మా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్థూలకాయం నివారణ, బాల్య దశ, సంరక్షణ, విద్య, గ్రామీణ శక్తికి మార్గం, శిశు, చిన్న పిల్లలకు ఆహార అలవాట్లు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. షేక్ జైద్ రాయల్ కు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రకృతిని పరిరక్షిస్తూ ఒక మొక్క అమ్మ పేరుతో మొక్కలు నాటి భూమికి సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గిడ్డమ్మ, ఏఎన్ఎం తులసి, ఎం ఎల్ హెచ్ పి వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఖైరున్, లక్ష్మీదేవి, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల పంపిణీ

## రాయదుర్గం ఇన్చార్జ్ ఆంజనేయులు



డి హీ రే హాల్ మండల పరిధిలోని మురిడి గ్రామంలో బుధవారం ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీటీసీ గంగాధర సర్పంచ్ వారి ఆధ్వర్యంలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు రోడ్లు వేయడం గాని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడం జరిగింది ఇందులో భాగంగానే బుధవారం మురడి గ్రామంలో రేషన్ కార్డులు పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ ముందు స్థాయిలో ఉందని వారు తెలిపారు

# తెలంగాణ విమోచన దినోత్సవని ఘనంగా నిర్వహించిన బిజెపి మండల శాఖ

## బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 17** భారతీయ జనతా పార్టీ మొగులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలాధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ జెండాను మండలాధ్యక్షుడు ఎగురవేసి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందరరేగా ముఖ్య అతిథిగా బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశం మొత్తానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న స్వతంత్రం సిద్ధిస్తే తెలంగాణ ప్రాంతానికి మాత్రం నిజాం నిరంకుశ పాలన నుండి 1948 సెప్టెంబర్ 17వ తారీఖున తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందడం జరిగిందని రాజకీయ పబ్బం గడుపుకొని బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎం పార్టీకి తలోగ్గి విమోచన దినోత్సవాన్ని నిర్వహించకపోవడం శోషనీయమని అన్నారు ఇదే రోజున నవభారత నిర్మాత భరతమాత ముద్దుబిడ్డ విశ్వ గురువు ప్రపంచం మెచ్చిన నేత మన ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు కావడం ఆనందదాయకమని మోడీ గారి 75వ పుట్టినరోజు సందరరేగా మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపి కేకు కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందరరేగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జన సేవ మరియు ప్రజాహితమే అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిజమైన కర్మయోగి ఆదర్శవంతమైన రాజకీయ నాయకుడు దేశానికి గొప్ప సేవలు అందించి మహనీయుని యొక్క జన్మదిన వేడుకలు జరుపుకోవడం దేశ ప్రజలందరూ మోడీ గారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చెవ్వ శేషగిరి మాజీ జెడ్పిటిసి కుమ్మరి సారయ్య, పర్లపల్లి ఎంపిటిసి దొంగల రాజయ్య,జిల్లా నాయకులు బండారి రవీందర్ పోతుగంటి సాయిలు పులి వెంకట్ రెడ్డి మునిగంటి మల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు బండారి శ్రీనివాస్ అరికాంతపు కృషా?రెడ్డి మండల ఉపాధ్యక్షుడు రాస బిక్షపతి తెప్ప రాజు కౌడగాని రాజేంద్రప్రసాద్ సమ్మోజి భాస్కర్ మండల నాయకులుబోయిన తిరుపతి చిలకమ్మారి రాజేంద్రప్రసాద్ పులి భాస్కర్ రెడ్డి మధుకర్ రేపల శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు పొడిశెట్టి రవి బోయిని కుమారస్వామి సామల తిరుపతిరెడ్డి రత్నాకర్ రెడ్డిరాజేష్ గుర్రపు శశి కుమార్ ఊరుగొండ ఓదెలు రాజయ్య ఓదేలు తదితరులు పాల్గొన్నారు



## సకాలంలో యూరియాను అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు కు మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు కృతజ్ఞతలు:

### గ్రామ సీనియర్ నాయకుడు ఎంపీటీసీ కమతం జయరాం రెడ్డి:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు** మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలోని ఆర్ బి కే లో రైతులందరికీ సకాలంలో 1340 బస్తాలు యూరియా మరియు డిఏపి 480 బస్తాలు అందించినందుకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు మరియు వ్యవసాయ అధికారులకు గ్రామ సీనియర్ నాయకుడు ఎంపిటిసి కమతం జయరాం రెడ్డి కృతజ్ఞతలు తెలియపరిచారు ,గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు ఎంపీటీసీ కమతం జయరాం రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వారి పంట వేసుకొన్న రైతులకు యూరియా అవసరమైన సమయంలో వాడుకోవాలని తెలియజేయడమైనది.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ శుభాకాంక్షలు - తెలిపిన బిజెపి నాయకులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 17** ఎమ్మిగనూరు కాలనీ కార్యాలయంలో నిర్వహించిన రక్త దాన శిబిరం కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష? ముఖ్య అతిథిగా పాల్గొని రక్త దానం చేశారు.

**ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో** అనంతరం మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర మోదీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజిఏ దయాసాగర్ , సీనియర్ నాయకులు దేశాయ్ గురు రాజ్, లలిత్ జైన్ , బి ఎల్ నారాయణ , బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శిలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యం

### - జాతీయ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యమని, తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారదర్శకత, జవాబుదారీతనం ప్రజాపాలనకు మూల సూత్రాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ : ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు.రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు.అదేవిధంగా పోలీసు సిబ్బందిని ఉద్దేశించి ప్రజల రక్షణే తమ ధ్యేయమని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్,భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు,ఆర్ఐ రత్నం,సిఐలు ఎస్ఐలు, డిపిఓ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన పెరియార్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 17, పల్లె వెలుగు** స్వాభిమాన పోరాటం.. సామాజిక సమానత్వం కోసం స్వాతంత్ర్యానికి పూర్వమే గొంతెత్తిన పెరియార్ గొప్ప యోధుడని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. బుధవారం పెరియార్ ఇ వి రామస్వామి 146 వ జయంతిని రామకృషా?పూర్ పట్టణం గాంధీనగర్ లో గల టీబీఎస్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మాట్లాడారు. ఒకవైపు బ్రిటిష్ పాలకులను ఎదిరిస్తూనే.. బలహీన వర్గాల ప్రజల విముక్తి కోసం, మహిళల స్వాభిమానం కోసం, సామాజిక సమానత్వం చైతన్యం కోసం పెరియార్ తీవ్రంగా కృషి చేశారని అన్నారు. పీడిత ప్రజల్లో సామాజిక సూర్తిని, ప్రేరణ రగిలించిన సమరశీలి పెరియార్ రామస్వామి అని అన్నారు.21వ శతాబ్దంలో జీవిస్తున్న మనం సామాజిక చైతన్యం సామాజిక న్యాయం కోసం ఒక అడుగు ముందుకేసి తెగించి లక్ష్యాన్ని సాధించాలన్నారు. పెరియార్ ఆలోచన విధానం, సిద్ధాంతాలు మనకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో టీబీఎస్ఎస్ నాయకులు గంధం బాబురావు, వేల్పుల మల్లేష్,లింగంపల్లి శ్రీనివాస్, కాంపెల్లి శ్రీకాంత్, యువజన నాయకులు నిహార్, అక్షర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రభుత్వ స్థలం అంటూ గాలికి పోయే ప్లెక్సీ ఏర్పాటు

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 17** పలు పత్రికలో ప్రచురితమైన భూ బకాసురులను పుట్టించేది అవినీతి అధికారులే.. అన్న వార్త రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ వార్తకు సంబంధించి రంగసముద్రం పంచాయితీ నర్సింగపల్లి సర్వే నెంబర్ 622 లోని 0.34 సెంట్ల ప్రభుత్వ స్థలంలో బుధవారం ఎట్టకేలకు రెవిన్యూ వాళ్లు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ స్థలం, ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం అంటూ రెండు కర్రల సహాయంతో ప్లెక్సీ బిగించారు. ఎన్నో ఒత్తిడిలు, అపోహలు, అనుమానాల మధ్య, ఆపసోపాలు పడుతూ విలేఖరులు బోర్డు పెట్టాల్సిందే అని గట్టిగా పట్టు పట్టడంతో వార్త ప్రజల్లోకి వచ్చిన వారం రోజులకు ఏర్పాటు చేశారు. విధిలేక తప్పని పరిస్థితుల్లో తూ..తూ..మంత్రంగా ప్లెక్సీ ఏర్పాటు చేశారని గాలి, వర్షం వస్తే ఈరోజే ఆ హెచ్చరిక బోర్డు నామరూపాలు లేకుండా కనపడకుండా పోతుందని ప్రజలు రెవిన్యూ అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. సర్వే నెంబర్ 415 లో వున్న భూమికి ఎన్ఓసీ తీసుకొని సర్వేనెంబర్ 622 లో బోరు, కరెంటు ట్రాన్స్ఫార్మర్ బిగించడం జరిగిందని, వీటిని కూడా తొలగించాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ను, రెవిన్యూ వారిని ప్రజలు కోరుతున్నారు. వర్షానికి, గాలికి చెక్కు చెదరకుండా ఉండేలా ఇనుప బోర్డును ఏర్పాటు చేయాలని, చిత్తశుద్ధితో ప్రభుత్వ ఆస్తులను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా భరతమాత సేవలో నిరంతరం పరితపిస్తున్న కారణజన్ముడు నరేంద్ర మోడీ

**- బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**

**-చిట్యాలలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు**

**-సివిల్ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేస్తున్న భాజపా శ్రేణులు**



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా..భరతమాత సేవలో నిరంతరం పరితపిస్తున్న కారణజన్ముడు మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను భాజాపా శ్రేణులు చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి బుర్ర వెంకటేష్ గౌడ్ చిట్యాల సివిల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు 75 సంవత్సరాల భారత రాజకీయ చరిత్రను తిరగరాసి, గాండీల కుటుంబాన్ని గాంధీలుగా మార్చుకుని చలామణి అవుతున్న వారి రాజకీయ పుటలను పెకిలించి భరతమాత ముద్దుబిడ్డగా..140 కోట్ల మంది భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా ఎదిగి..రాజకీయ జీవితాన్ని మార్చిన అపర చాణక్యుడు..ఆ భగవత్ స్వరూపుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. 2012లో భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలను చేపట్టినప్పటి నుండి భారత్ సంక్షేమమే లక్ష్యంగా..భారత ప్రజల క్షేమమే ధ్యేయంగా..అఖండ భారత్ నిర్మాణమే తన ఊపిరిగా భావిస్తూ..విశ్రాంతి లేని నాయకుడిగా..ఒక యువకుడి వలె రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ..భారత్ ప్రతిష'తను ప్రపంచ దేశాల నలుమూలల వ్యాపింప చేస్తూ..దిగ్విజయంగా మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ దేశ చరిత్రను తిరగరాశాడన్నారు. 17 సెప్టెంబర్ 1950 న వాద్ నగర్ మహసానా (గుజరాత్)లో హీరాబేన్-దామోదర్ దాస్ ముల్చన్ దాస్ లకు మూడవ సంతానంగా జన్మించిన ఆయన రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడని, 1987లో భారతీయ జనతా పార్టీలో చేరిన ఆయన 1995లో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శిగా, 1998లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 2001లో కేశుభాయ్ పటేల్ స్థానంలో తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంపికైన ఆయన అనంతరం 2002, 2007, 2012 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేశాడన్నారు. అనంతరం 2014లో భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టిన ఆయన..దేశంలో తిరుగులేని నాయకునిగా ఎదిగాడని, అనంతరం 2019, 2024లో సైతం భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టి భారతదేశ రాజకీయ చరిత్రను తిరగరాసిన గొప్ప నవ యువ నాయకుడు మన నరేంద్ర మోడీ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య,సుద్దాల వెంకటరాజ,వీరు,గజనాల రవీందర్,గుండ సురేష్ మండల ప్రధాన కార్యదర్శి మేడం శ్రీకాంత్,చింతల రాజేందర్,నల్ల శ్రీనివాస్ రెడ్డి,గోపగాని స్వామి,అశోక్ చారి,చెన్నవేని సంపత్,వీరస్వామి,వివేక్,కదం రాజు,సూర శ్రీకాంత్,కేంసారపు ప్రభాకర్,వల్లాల ప్రవీణ్,సాదా సదానందం,శ్రీహరి, బుర్రి తిరుపతి,కత్తుల ఐలయ్య,గొప్పగాని రాజు,మాదారం రాజు,ప్రభాకర్,మార్తా అశోక్,సారంగపని,తీగల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ పట్టణంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నాయకుడు: భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17** ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్తి నారి, స్వసక్తి పరివార అభియాన్ ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం టీడీపీ యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ హెల్త్ కేర్ సెంటర్ క్యాంప్ పెట్టడం ఆళ్లగడ్డ పట్టణ ప్రజలకు చాలా ఉపయోగకరమని అలాగే ప్రతి మండలంలో హెల్త్ కేర్ సెంటర్ క్యాంప్ పెట్టేలాగా చూస్తామని డాక్టర్లకు ఏ అవసరమున్న ఏ సమస్య అయినా కూడా తమ దృష్టికి తీసుకువస్తే హాస్పటల్ కు సంబంధించన ఏమైనా కావాలంటే తెలపాలని సంబంధిత మంత్రులతో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడి తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించుటకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సుజాత మాట్లాడుతూ .. ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు కేంద్ర ప్రభుత్వం ఈ ఆరోగ్య శిబిరాలను దేశవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష టిడిపి నాయకుడు నాగాంజనేయులు, డాక్టర్లు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 19వ వార్డులో ఘనంగా మోడీ పుట్టినరోజు వేడుకలు

### గణేష్ నగర్ ఆటో స్టాండ్ వద్ద కేక్ కట్ చేసిన బీజేపీ నాయకులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు 19వ వార్డులో ఘనంగా జరిగాయి. గణేష్ నగర్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి తమ పార్టీని అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలతో పాటు స్థానిక పాఠశాలల విద్యార్థులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని కల్లూరు అర్బన్-2 ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోడీ దేశాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలుస్తోందని అన్నారు. విద్యార్థులకు, యువతకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు మోడీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవితేజ, బీజేపీ సభ్యుడు చామకూరి వీరప్ప, యువ మోర్చ నాయకుడు రఘు, కృష?, లింగం, రమణతో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వార్డులోని ప్రజల దృష్టిని ఆకర్షించింది. స్థానిక ప్రజలు, విద్యార్థులు మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజాస్వామిక తెలంగాణ నిర్మిద్దాం

ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం అందరం కలిసి ముందుకు సాగుదామని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం పిలుపునిచ్చారు. తెలంగాణ విలీన దినోత్సవం సందరరేగా బుధవారం టీజేఎస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు సాగించిన సుదీర పోరాటాల ఫలితంగానే నిజాం పాలన అంతమైందని, భారతదేశంలో హైదరాబాద్ విలీనమైందని గుర్తుచేశారు. కాగా, ప్రజాపాలనా దినోత్సవం సందరరేగా అసెంబ్లీ ఆవరణలో స్పీకర్ ప్రసాద్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దానికి ముందు స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ ఆవరణలోని మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

# ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ







## నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా ప్రజా ప్రభుత్వ పాలన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్

**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో,ప్రతి నిర?యం సందరరేలో వారి త్యాగాలు గుర్తుంటాయని,నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని, తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులని,వారి ఆలోచనలే ప్రభుత్వ ఆచరణ, వారి ఆకాంక్షలే... ప్రభుత్వ కార్యాచరణ తెలంగాణ సర్వతోముఖాభివ ృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుఛాలు అందించి స్వాగతం పలికారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంత ృత్వానికి, పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా సాయుధ వీరులు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను ముట్టడించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం సెప్టెంబర్ 17, 1948న మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గడ్డపై ఆవిష్క ృతమైందన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు అది పేర్కొన్నారు. తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య, వరంగల్ కు చెందిన షేక్ బందగి భాను నాయక్ లకు నివాళులర్పించారు. తమ ప్రాణాలను ఒడ్డి సాయుధ పోరాటానికి ఊపిరి పోసిన నాటి సాయుధ పోరాటంలో ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. సర్వం కోల్పోయినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయక ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలియచేశారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజని, ఈ శుభదినాన్ని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా నిర్వహించాలని నిర?యించామని తెలిపారు. సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసి...ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం 4 కోట్ల ప్రజల ఆకాంక్ష, వారి ఆలోచన, నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి, గడిచిన పదేళ్లలో ప్రజలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో తమ భాదలు తీరతాయని ఆశించారో అవి నెరవేరలేదన్నారు. ప్రభుత్వ ఆశ, ఆలోచన, ఆచరణ ప్రతీది ప్రజా కోణమేనని, అందుకే ఈ శుభ దినాన్ని ప్రజా పాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా, బాధ్యతగా ఉండాలని, ప్రతి నిర?యంలో ప్రజల కోణం ఉండాలని, అమరుల ఆశయాలు ఉండాలని, యువత ఆకాంక్షలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి అభివ ృద్ధి దిశగా అడుగులు వేస్తూ, విధ్వంసమైన తెలంగాణ పునరుజ్జీవనానికి చర్యలు చేపట్టామని తెలిపారు.ఉద్యమ కాలంలో తెలంగాణ ఆకాంక్షలను గళమెత్తి వినిపించిన అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించి తెలంగాణ సాంస్క ృతిక పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహన్ని గత సవంత్సరం డిసెంబర్ 9న అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. గద్దర్ పేరుతో సినిమా అవార్డులు ఇస్తున్నామని,కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని ఇలా...ప్రతి ఆలోచనలో తెలంగాణ సాంస్క ృతిక వైభవం దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, మన రాష్టాన్ని ప్రపంచ వేదికపై "ఫ్యూచర్ స్టేట్"గా బ్రాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఇదొక వ్యూహాత్మక ప్రయత్నమని, యువత భవితకు పెనుసవాలుగా మారిన మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలన విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తయారు చేస్తున్నామని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో యువత నైపుణ్యాలకు పదును పెట్టి... ఉపాధి, ఉద్యోగ భద్రతకు భరోసా ఇస్తున్నామన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు తెలంగాణ క్రీడా చరిత్రలో కీలక మవుతోందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఏక కాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతులకు రుణమాఫీ చేశామని,ప్రతి ఒక్క అర్హుడు రుణమాఫీ లబ్ధి పొందేలా చేశామని అన్నారు.6 నెలల వ్యవధిలో 18 వేల కోట్ల రూపాయలు 22 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని సగర్వంగా చెబుతున్నానని, ఇదీ రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. జిల్లాలో కోటి 58 లక్షల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని, దీనివల్ల ఆడబిడ్డలకు 81 కోట్ల 11 లక్షల రూపాయలు ఆదా జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఈ పథకం మొదలు పెట్టామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైడీ సేవలకు ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పనకు వెంటిలేటర్లు ఏర్పాటు చేశామని, 3 కోట్ల రూపాయల విలువ గల సిటి స్కాన్ యంత్రం తదితర పరికరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడం ద్వారా 68 వేల 188 కుటుంబాలకు మేలు చేశామన్నారు. దీని కోసం ఇప్పటి వరకు 6 కోట్ల 55 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించామని తెలిపారు.200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న ఇళ్లకు గ ృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ఈ పథకంతో 52 వేల 440 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, దీని కోసం ఇప్పటి వరకు 183 కోట్ల రూపాయల మేర సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశలో జిల్లాకు 3 వేల 834 ఇళ్లు మంజూరు చేశామని,ప్రతి ఇంటి నిర్మాణానికి ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని, 2 వేల 570 ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉండగా 15 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించామని పేర్కొన్నారు. రైతుబరోసా క్రింద కేవలం 9 రోజుల్లోనే 115963 మందికి 139 కోట్ల 54 లక్షల 73 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించామని, 29 వేల 683 మందికి 299 కోట్ల 34 లక్షల 47 వేల రూపాయలు రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రభుత్వమే బీమా చెల్లిస్తూ అమలు చేస్తున్న రైతుబీమాలో నమోదైన 83,750 మందిలో మరణించిన 358 రైతు కుటుంబాలకు 17 కోట్ల 90 లక్షలు చెల్లించామని తెలిపారు.ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ఇందిరా మహిళాశక్తి పథకం ప్రారంభించామని,మహిళల ఆర్థిక స్వావలంభనకు పెట్రోల్ బంకులు, ఆర్టీసి సంస్థకు బస్సులు అద్దె కు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి జరిగిన సరస్వతి పుష్కరాల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, మే 15 నుండి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు కుంభమేళాను తలపించాయని, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతర పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. 12 రోజుల పాటు జరిగిన ఈ పుష్కరాలకు 30 లక్షల మందికి పైగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి సరస్వతి మాతను, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాశీ పండితులచే ప్రతి రోజు నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి పుష్కరాలకు హైలెట్ గా నిలిచిందన్నారు.ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ, దసరా సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని, పూల పండుగని, మహిళలు పెద్దఎత్తున బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో కొలిచే వేడుకని, ఈ పండుగలను మహిళలు ఘనంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 8 వేల 129 మహిళా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న 85,083 మంది మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణి కార్యక్రమం చేపడుతోందని తెలిపారు.మారుమూల గ్రామాలు,నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివ ృద్ధికి నిరంతర క ృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి, పార్లమెంటు,శాసనమండలి,శాసనసభ్యులకు,జిల్లా ప్రజలకు,ప్రభుత్వ యంత్రాంగానికి,పాత్రికేయులకు హ ృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.ఈ వేడుకల్లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే,గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఏఎస్పి నరేష్ కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గీతాలు ఆలపించారు.అనంతరం జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన స్వఛతే హీ సేవ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేపించారు.



## రామగుండం కమీషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపి అంబర్ కిషోర్ ఝూ.





**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 17, పల్లె వెలుగు** ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందరమేుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శు భాకాంక్షలు తెలియజేశారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని కావున తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి ద ృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చొరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

### 49వ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలి. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్17** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీపుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క ఆవిరావే దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈ నెల 21వ తేదీన హనుమకొండ లో అలాగే 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో జరిగే 49 వ ఆవిరావే దినోత్సవాలను జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు . సంఘం వ్యవస్థాపకులు జే బీ రాజుగారు తేదీ 21 సెప్టెంబర్ 1976లో రిజిస్ట్రేషన్ చేయబడినదని ఇది 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49వ ఆవిరావే దినోత్సవం జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు ఈ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య కార్యదర్శి నాగరాజులు అని తెలిపారు .ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొవాలి అని తెలిపారు . ఈకార్య క్రమములో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు నిమ్మల భద్రయ్య, ఉపాధ్యక్షులు బొచ్చు నరసయ్య, మొగుళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్, ప్రధాన కార్యదర్శి బండారి అశోక్, నాయకులు బండారి బిక్షపతి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి గారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమాన్ని శ్రీకారం చేసిన కార్యక్రమం "స్వాస్థ నారీ స్వశక్తి

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్17** పరివార్"కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని మానస అలాగే మండల రెవెన్యూ అధికారి సునీత, ఎంపీడీవో సురేందర్, ,ఎంఈఓ కుమారస్వామిలి హాజరైనారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళలు ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తుందో అందరికీ తెలిసిందే ,ఇంటింటా స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని సంకల్పంతో ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగించుకోవాలని అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు గ్రామస్థాయి నుండి నగరాల వరకు అన్ని చోట్ల శిబిరాలు నిర్వహించ బడుతుందని తెలియజేసినారు .ఈ 15 రోజులు "స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమం మన మొగుళ్ల పెల్లి మండలంలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొగుళ్లపల్లి లో సేవలందించబడునని తెలియజేసినారు. ముఖ్యంగా మహిళలు పలు వ్యాధులతో బాధపడుతున్నారని ముఖ్యంగా బిపి ,షుగర్, క్యాన్సర్ లాంటి వ్యాధులు రక్తహీనతలు, క్షయ వ్యాధి, సికిల్ సెల్ ఎనీమియా లాంటి మొదలైన వ్యాధులతో బాధపడుతున్నారని వారికి వైద్య పరీక్షలు చేసి రోగనిర్ధారణ అయితే వెంటనే తగిన చికిత్స చేసి మందులు అందజేస్తారు అని తెలియజేసినారు .ఈ అవకాశాన్ని మండల మహిళలు అందరూ సద్వినియోగించుకోవాలని తెలియజేసినారు . ఈ కార్యక్రమాన్ని మా వైద్య సిబ్బందితోపాటు అన్ని శాఖల ప్రభుత్వ సిబ్బంది సహకరించాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ఆస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## ప్రపంచంలో మొట్టమొదటి ఇంజనీర్ అని విశ్వ కర్మ భగవానున్ :రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్

### విశ్వబ్రాహ్మణులు కుల వ ృత్తులు చేస్తూ సమాజానికి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారు : ఎమ్మెల్యే జిఎస్ఆర్

**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి** :బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వ కర్మ జయంతి వేడుకలలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, జ్యోతి ప్రజ్వలన చేసి,వివిధ కుల సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ మాట్లాడుతూ క్రీస్తు పూర్వం వేల సంవత్సరాల క్రితం రచించిన వేదాలలో విశ్వకర్మభగవానుని గురించి ప్రస్తావించబడిందని ఆనాటి కాలంలో విశ్వకర్మ మహర్షి మనకు కర్మయోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడని పేర్కొన్నారు. ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైందని తెలిపారు.అనేక రకాల అదుతే కళ్ళకందాలు విశ్వకర్మ తయారు చేశారని, ఇప్పటికీ దేశంలో చాలా చోట్ల విశ్వకర్మలు చెక్కిన శిల్పాలు ఉన్నాయి అని ప్రపంచంలో మొట్టమొదటి ఇంజనీర్ అని విశ్వ కర్మ భగవానునని కొనియాడారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. విశ్వకర్మ భగవానుడు స ృష్టికి మూలం అని ఆయన వారసులుగా విశ్వబ్రాహ్మణులు కుల వ ృత్తులు చేస్తూ సమాజానికి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు.విశ్వకర్మలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ప్రభుత్వం కుల వ ృత్తులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.విశ్వకర్మలు కొన్ని చోట్ల దేవాలయాల్లో పూజారులుగా కొనసాగుతున్నారని వారికి ప్రభుత్వం నుండి దీప దూప నైవేద్యాల పథకం ద్వారా గౌరవ వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు విశ్వకర్మ భగవానుని చరిత్ర భవిష్యత్తు తరాలకి అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,బీసీ సంక్షేమ అధికారి ఇందిర, సహాయ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ లోని అంబేద్కర్ యువజన సంఘం భవనానికి పునరావసం క్రింద వచ్చిన ప్లాట్, నష్టపరిహారం, ఏమైంది.?

### శ్రీరాంపూర్ శాఖ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు తిప్పర రమేష్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 17, పల్లె వెలుగు** శ్రీరాంపూర్ ఏరియాలోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా శ్రీరాంపూర్ శాఖ ఉపాధ్యక్షులు తిప్పారపు రమేష్ మాట్లాడుతూ..... శ్రీరాంపూర్ అంబేద్కర్ యువజన సంఘం శాఖకు సంబంధించిన అంబేద్కర్ భవన నిర్మాణానికి ఆర్థిక లావాదేవీలు, తదుపరి కార్యాచరణలు, ఎన్ హెచ్ 363 హైవే రోడ్డు నిర్మాణంలో పోయినటువంటి అంబేద్కర్ భవనానికి వచ్చిన ల్యాండ్ విషయం నూతన భవన నిర్మాణం కొరకు చర్చించడం జరిగిందనీ, ఇందులో భాగంగా కమిటీకి సంబంధించిన పాత కమిటీ సభ్యులను ఆర్థిక లావాదేవీల విషయం గురించి ఫోన్లో సంప్రదించగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో పాటు మాకు ఏం తెలవది ఒక్కరికే తెలుసు వారితోనే మాట్లాడుతామని అనడం మూర?త్వపు ఆలోచనలు అని ఇలాంటి పనికిమాలిన ఆలోచనలు మానుకొని వెంటనే ఆర్థిక లావాదేవీలకు సంబంధించినటువంటి విషయాలను కమిటీకి అందించాలని కోరారు. ఇది ఏ ఒక్కరి సొంత ఆస్తులు కావని, వారి సొంతానికి వాడుకోవడం సమంజసం కాదని, కానీ కొంతమంది వాళ్ళ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రజల ధనం ప్రజా సమస్యలకే ఉపయోగించాలి తప్ప ఎవ్వరు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించు కోరాదని విమర్శించారు. ఒకవేళ వచ్చిన నష్టపరిహారం డబ్బులు సంఘానికి అందించని ఎడల రానున్న రోజుల్లో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అలాగే దీనికి సంబంధించిన ఈడి కి ఫిర్యాదు చేసి ప్రెస్ మీట్ పెట్టి దోషులను ప్రజలకు తెలియజేస్తామని, అంతేకాకుండా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు. అప్పటికి వారి వైఖరిలో ఎటువంటి మార్పు రానటువంటి పక్షంలో కొత్త రోడ్ సెంటర్లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఎవరైతే అవకతవకలకు పాల్పడ్డారో వారి దిష్టిబొమ్మలు దగ్ధం చేయడానికి కూడా వెనకాడబోమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కొంకటి రవి,నరేష్, పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి** :విశ్వకర్మ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం గణపురం మండల కేంద్రంలోని బాబా దేవాలయంలో విశ్వకర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిలుమోజు రాజు మండలం ఉపాధ్యక్షులు శీలవంతుల సాయి క ృష? కార్యదర్శి బాలాజీ నవీన్ ,గ్రామ అధ్యక్షుడు ముప్పుడోజ్ బ్రహ్మచారి,చిలుమోజ్ కిరణ్ చిరు మోజు రాజు ,శంకర్ బాలాజీ కిరణ్ కొండపర్తి ప్రమోద్ తంగళ్ళపల్లి చక్రీధర్ ప్రణీత్ ముప్పుడోజు రాజు సతీష్ వేణు వంక శంకర్ ,గజ్జల రామక ృష? తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**వెల్దండ సెప్టెంబర్ 17 పల్లెవెలుగు దినపత్రిక:** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నో భూపతిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ మిలిటరీ అధికారి జే.ఎన్. చౌదరి ఆధ్వర్యంలో నాలుగు దిక్కుల నుంచి ముట్టడించి నిజాం నిరంకుశత్వ రాజ్యాన్ని అణచివేయడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి, దొడ్డి కొమరయ్య, భీమిరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల కమలమ్మ, వీరనారి చాకలి ఐలమ్మ మరెందరో నిజాం నిరంకుశ రాజ్యంపై పోరాడారన్నారు. బ్రిటిష్ వారితోడి పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, గుద్దేటి కిష్టాలు, కొయ్యల పుల్లయ్య, రేవల్లి రాజు, పుట్ట యాదయ్య, పిల్లి దేవేందర్, యాదగిరి మరియు గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణకు నేడే అసలైన స్వాతంత్ర్య దినోత్సవం

**ఇది కేవలం కమ్యూనిస్టులు, మట్టి మనుషుల పోరాట పలితం**




**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, (పల్లె వెలుగు న్యూస్)** ఈరోజు భారత కమ్యూనిస్ట్ పార్టీ ములుగు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవణము లో మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందఠరేగా జాతీయ జెండాను ఆవిష్కరించి సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ.భారతదేశం యావత్తు స్వాతంత్ర సంబురాలు జరుపుకుంటున్న 1947 ఆగస్టు 15 వ తేదీ కానీ తెలంగాణకు మాత్రం స్వాతంత్ర్యం రాక నైజాం నవాబు, వారి తాబేదార్లు ,ధేశ్ముఖ్ లు, దొరలు భూస్వాములు, తెలంగాణ వారి జాగీరుగా నరహంతక పాలన,సభరేడ వర్గాలు నరక యాతన అనుభవిస్తున్న రోజుల లో కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం లో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల కమలాదేవి,మగ్ధూంమోయినోద్ధీన్, షేక్ భంధగీ, దొడ్డి కొమురయ్య,చిట్యాల ఐలమ్మ,నల్లా నర్సీములు,గారలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపు మేరకు అనేక మంది సబ్బండ వర్గాలు ఏది దొరికితే అదే ఆయుధంగా మట్టి మనుషులు అంతా ఏకమై జరిపిన వీరోచిత పోరాట ఫలితంగా 1948 సెప్టెంబర్ 17 వ తేదీన నిజాం నవాబు వారి తాబేదార్లు ధేశ్ముఖ్ లు దొరలు భూస్వాములు, రజాకార్లు,బ్రతుకుతె చాలు అని పరుగులు పెట్టి దారులు దొరుకక లొంగిపోయిన రోజు తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన రోజు సంబురాలు జరుపకున్న నిజమైన రోజు, అంతేకానీ పటేల్ సాభ్ పాత్ర మాత్రం కాదు అన్నారు పటేల్ చీకటి ఒప్పందం వల్ల నరరూప రాక్షసుడు నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కు రాజ్ ప్రముఖ్, (గవర్నర్) పదవితో పాటు రాజభరణాలతో వారికి సకల భోగాలు కల్పించి నారు అన్నారు అంతే కాకుండా నాటి పోరాటం లో ఏ మాత్రం పాత్ర లేని నేటి మతోన్మాద పార్టీ వారు మాత్రం అది హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరించి కమ్యూనిస్ట్ పోరాటాలాను కనుమరుగు చేయాలనుకోవడం సూర్యుని మీద ఉమ్మి వేసినట్లుగా ఉంటుంది అన్నారు కనుక తెలంగాణకు జూన్ 2 వ తేదీ కాకుండా సెప్టెంబర్ 17 వ తేదీనే నిజమైన స్వాతంత్ర్య దినోత్సవముగా జరుపాలని డిమాండ్ చేశారు, నాటి పోరాటాలను పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు, నాటి పోరాట సూర్తీ తోని సమసమాజ స్థాపనకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నేత ఇంజం కొమురయ్య, సిపిఐ మండల కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, మంకిడి క్రిష?, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి సాగర్, కార్మిక సంఘాల నాయకులు పోలం కొండయ్య,కొక్కుల రాజేందర్,మాతంగి శ్యాంసుందర్,బోడ రమేష్ గాలి సమ్మన్న,మంకిడి క్రిష?, సురేష్, వేణు,,పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, ,కుడుముల సమ్మక్క,గుంజె శ్రీనివాస్, బిక్షపతి, రాంబాబు, రమేష్, గణేష్ ,పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట అధికార ప్రతినిధి దిలీపాచారి గారికి పూర్ణకుంభ స్వాగతం పలికిన విశ్వకర్మలు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 17( పల్లె వెలుగు) :** బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మలంతా కలిసి యజ్ఞ యాగాలు చేయడం జరిగింది ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి గారిని పూర?కుంభ స్వాగతంతో ఆహ్వానించడం జరిగింది.. విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న దిలీప్ గారు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవం గా మన దేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు పిలుపునిచ్చారు.. విశ్వకర్మలకు గౌరవార్థకం నరేంద్ర మోడీ గారు తీసుకొచ్చిన సందఠరేగా వారికి విశ్వకర్మలంతా అండగా ఉండాలంటూ అలాగే విశ్వకర్మలంతా అన్ని రంగాల్లో రాణించి సమాజంలో మంచి గౌరవంతో ప్రజలకు మంచి చేసే సౌహృదయంతో ఉండాలని వారి సందఠరేగా తెలియజేయడం జరిగింది.. విశ్వకర్మ సోదరులారా పంచ వృత్తులు అన్ని ఒకే తాటిపై ఉంటూ రాజకీయంగా కూడా విశ్వకర్మలు ఎదగడానికి కృషి చేయాలని విశ్వకర్మలు అన్ని రంగాల్లో ఉంటూ ఒకరికి ఒకరు సహకరించుకొని విశ్వకర్మల ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తున్న నరేంద్ర మోడీ గారికి కూడా అండగా ఉండాలని వారి సందఠరేగా తెలిపారు.. విశ్వకర్మ అంటే కేవలం పనిముట్లు బంగారు చేసే వారే కాదు ఈ సమాజానికి దిక్సూచి అనేది మర్చిపోకండి విశ్వకర్మలు లేనిది విశ్వంబు లేదు అని దేవతల నాడే చెప్పడం జరిగింది అలాంటి విశ్వకర్మల మనము ఈ సమాజానికి మంచి చేయడంలో ముందుండాలని వారు తెలియజేశారు.. వారి వెంట విశ్వకర్మ సంఘం నాయకులు పాండు చారి, జయప్రకాశ్ చారి, గోపాల్ చారి, సురేందర్ చారి, సత్యం చారి, ధన్నోజు నరేష్ చారి , రామ కృష? చారి, రవి చారి, సింహాచలం చారి, మన్యం చారి, శేఖర్ చారి, రాజు చారి తదితరులు వారు వెంట ఉన్నారు..



## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.

**- అధికారులు సమన్వయం తో పనిచేయాలి.**

**- రాష్ట పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17 ( పల్లె వెలుగు న్యూస్)** గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి వివిధ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ అండ్ బి, పి ఆర్, ట్రైబల్ వెలేఠర్, ఇర్రిగేషన్, ఆర్ డబ్లు ఎస్ తదితర శాఖ లలో చేపట్టిన నూతన పనులను, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందఠరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి నెల త్రాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించుకుని ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో 100% టాయిలెట్ , త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం పై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ విభాగాలు తక్షణ కృషి చేయాలని అన్నారు.విద్యాశాఖ అధికారుల తో సమావేశాలు నిర్వహించి ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణా సేవలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోంది

**- సామాజిక బాధ్యతలో భాగంగా యాత్రా దానం అనే వినూత్న కార్యక్రమానికి టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం..**

**- యాత్రా దానం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రా దానం కార్యక్రమాన్ని టీజీఎస్ఆర్టీసీ అమల్లోకి తీసుకురావడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందూ, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మీ, కాంగ్రెస్ నేతలతో కలిసి యాత్రా దానం పోస్టర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటుందని, అలాంటి వారికి యాత్రా దానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. అదనపు ఆదాయాన్ని గడించేందుకు తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్(టీజీఎస్ఆర్టీసీ) టూర్ ప్యాకేజీల కొరకు యాత్రా దానం – బస్సును బహుమతిగా ఇవ్వండి. ఒక ప్రత్యేక కార్యాచరణ పథకం రూపొందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 2025 జూన్, 27వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ అంతటా టూర్ ప్యాకేజి అనే కొత్త పథకాన్ని ప్రారంభించి అరుణాచలం, భద్రాచలం, నాగార్జున సాగర్, విశాఖపట్నం, విజయవాడ, యాదగిరిగుట్ట/స్వర?గిరి, వరంగల్, కాళేశ్వరం, అనంతగిరి, కొమురవెల్లి, ద్వారక తిరుమల/అన్నవరం, వేములవాడ మొదలైన పర్యాటక ప్రాంతాలకు అన్ని డిపోల నుండి ప్రతీవారం టూర్ ప్యాకేజీలు చేపట్టి క్రమం తప్పకుండా టూర్ నిర్వహించబడుతున్నాయన్నారు. ప్యాకేజీలను మెరుగుపరచడానికి దోహదపడే, యాత్రా దానం బస్సు ప్రయాణాన్ని బహుమతిగా ఇవ్వండి. అనే కొత్త పథకాన్ని సంస్థ ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిలో సొంత కుటుంబసభ్యులు, బంధువులు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ ఆర్ ఐ లు, స్వఛరేద సంస్థలు, కుటుంబాలు లేదా వ్యక్తుల స్పాన్సర్షిప్తో అర్హులైన సంఘాలకు ఏర్పాటు బస్సు ప్రయాణం చేయబడుతుందన్నారు. ఈ పర్యటనలతో తీర్థయాత్రలు, విహారయాత్రలు లేదా ప్రత్యేక వినోద ప్రయోజనాలకోసం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ప్రియమైనవారి స్మారక దినాలు లేదా ఇతర వ్యక్తిగతంగా ముఖ్యమైన సంఘటనల వేడుకలు లేదా జ్ఞాపకార్థం కొరకు అంకితం చేయవచ్చునన్నారు. యాత్రా దానం గిఫ్ట్ ఎ బస్ ట్రావెల్ స్కీమ్ అనేది సంస్థ ప్రారంభించిన ఒక వినూత్న ప్రజా సంక్షేమ కార్యక్రమం అని, ఇది వ్యక్తులు, కుటుంబాలు, కార్పొరేట్ సంస్థలు, సంఘాలు, ఉమ్మడి కుటుంబాలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు లేదా ఏదైనా ఇతర చెల్లుబాటు అయ్యే చట్టబద్ధమైన సంస్థలు, ధార్మిక సంస్థలకు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, వైకల్యం ఉన్న సమూహాలు, ఇతర అర్హత కలిగిన సేవలను స్పాన్సర్ చేయడానికి అనుమతిస్తుందని ఎమ్మెల్యే ఈ సందఠరేగా తెలియజేశారు.



## సరైన పోషణతో సంపూర్ణ ఆరోగ్య సమ సమాజం రూపుదిద్దుకుంటుంది :ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి** :సరైన పోషణతో సంపూర? ఆరోగ్య సమ సమాజం రూపు దిద్దుకుంటుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం చిట్యాల మండలం జూకల్లు రైతు వేదికలో పోషణ మాస మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ప్రారంభించారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చేనెల 16వ తేదీ వరకు జరగనున్న పోషణ మహోత్సవాలలో ప్రతి ఇంటిని సందర్శించి పోషన్ లోపం ఉన్న గఠిణీ లను,తల్లులను,చిన్నారులను గుర్తించి ఆరోగ్యవంతులుగా చేయడం ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పిల్లలు ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నెల రోజులు కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన అంగన్ వాడి భవనాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని ఎలాంటి లోటు రాకుండా చూస్తామన్నారు.పిల్లలకు సక్రమంగా పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్యానికి చక్కటి పునాది ఉండాలని అందుకు చిన్నప్పుడు నుంచి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పోషణ. లోపం వల్ల చిన్నతనం నుండే వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పదుతున్న వారిని గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన పటిష్టమైన సమాజ రూపుదిద్దుకుంటుందని సూచించారు. సమాజానికి ఉపయోగపడే ఆరోగ్య పౌరులుగా తయారు చేసిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పోషణ లోపం లేని జిల్లాగా తయారు చేయాలని తెలిపారు.ప్రతి గ్రామం మండలం జిల్లాస్థాయిలో పోషణ మాసోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించాలని తెలిపారు. స్థానికంగా లభ్యమయ్యే ఆహార పదార్థాలపై ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పోషణ లోపాన్ని అధిగమించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ న్యూట్రిషన్ కింద పోషణ మాసోత్సవంలో గఠిణీలు, పాలిచ్చే తల్లులకు, చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలో పోషణ మాంసంపై ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల డేటా ఉందని గత ఆరు నెలల నుండి పర్యవేక్షించి పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పోషన్ లోపం ఉన్న చిన్నారులు గుర్తించి ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని ఆయన సూచించారు.పోషణ లోపం ఉన్న చిన్నారుల ఆరోగ్యంపై మరింత ఫోకస్ చేయాలని అని పేర్కొన్నారు.అనంతరం గఠిణీలకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, కిషోర బాలికలకు పల్లి, మిల్లెట్ పట్టీలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి తాసిల్దార్ ఎంపీడీవో జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వస్త్ నారీ..సశక్త్ పరివార్ అభియాన్' సద్వినియోగం చేసుకోవాలి

**15 రోజులపాటు ప్రత్యేక వైద్య పరీక్షలు**

**రక్తదాతలు పీహెచ్ సీలో పేరు నమోదు చేసుకోవాలి**

**గణపురం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష**



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** స్వస్త్ నారీ..సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గణపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం లో స్పెషలిస్ట్ వైద్యులచే శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. 17 సెప్టెంబర్ (బుధవారం) నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు దేశ - వ్యాప్తంగా 'స్వస్త్ నారీసశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం అమలు చేయనుందని అనూష వివరించారు. ఒక్కో రోజు ఒక స్పెషలిస్ట్ వైద్యులు ఉండే లా శిబిరాల షెడ్యూల్ రూపొందించడం జరిగిందన్నారు మొదట సీహెచ్సీలు, పీహెచ్సీలు అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో శిబిరాలు కొనసాగుతా యనిఈఎన్టీ, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత పరీక్షలతో పాటు నోటి, రొమ్ము, ఇతర కేన్సర్, రక్తహీనత, టెలిమానస్, గఠిణులకు ఆరోగ్యం, సికిల్సెల్ ఎనిమియా తదితర పరీక్షలు పీహెచ్ సీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచిం చారు అదేవిధంగా ఈ కార్యక్రమం లో భాగంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగు తుం దని ఆసక్తి ఉన్నవారు పీహెచ్సీలో సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పేదోడి ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు భరోసా

**సీఎం రిలీఫ్ ఫండ్ : నీలం మధు ముదిరాజ్..**

**3.25 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత..**

**కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం వేల కోట్లు ఖర్చు..**



**పటాన్ చెరువు సెప్టెంబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** పేదోడికి సీఎం సహాయనిధి ఆరోగ్య, ఆర్థిక భరోసా కల్పిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ఇస్నాపూర్ మున్సిపాలిటీ–తిప్పగుడిసే సుజాత (60,000), కరణం మంజుల (60,000/–),తిప్పగుడిసే నవీన్(30,000), చిట్కుల్ పరిధిలోని మన్నే వెంకటేష్ (60,000), బొల్లారం మున్సిపాలిటీ – రెడ్డి లక్ష్మణ్ రావు (60,000), గుమ్మడిదల మున్సిపాలిటీ – తుడుం రాజమ్మ (?55,000/–) మొత్తం ?3,25,000/– విలువగల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు వారి కుటుంబీకులు, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, దానయ్య, ముత్తంగి అశోక్, తుడుం శ్రీనివాస్, గారెల మల్లేష్, మన్నె రఘు, భిక్షపతి రెడ్డి, గోపాల్, గారెల శ్రీనివాస్, దశరథ్, అనిల్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాం ప్రారంభం.





**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17( పల్లె వెలుగు** సేవ ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు.బుదవారం కలెక్టరేట్ ఆవరణం లో స్వఛతేహి సేవ ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వఛతేహి సేవ ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపడి దోమలు ఈగలు రాకుండా శుభ్రంగా వాతావరణం ఉంటుందని, స్వఛతేహి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామాలలో మల్టీపర్పస్ స్టాప్ కి ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ పరిసరాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు వివిధ వివిధ అవగాహన కార్యక్రమాలు రంగోలి వ్యాసరచన మొదలైన కార్యక్రమాలను విద్యార్థుల ద్వారా మహిళా సంఘాల ద్వారా గ్రామంలోని యూత్ ద్వారా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాలు 17వ తారీకు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు నిర్వహించవలసిందిగా ఆదేశించారు. అక్టోబర్ రెండు నాడుపెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహించి ఒడియా ప్లస్ మోడల్ గ్రామంగా తీర్మానాలు జరిపించి అవగాహన కార్యక్రమాలు చేసే విధంగా చర్యలు తీసుకునే విధంగా చూడాలని అన్నారు. రోజువారీగా గ్రామపంచాయతీలలో చేపించి పారిశుద్ధ్యన్ని మెరుగుపడేలా చర్యలను తీసుకోవాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరీష్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిపిఓ దేవరాజు, స్వఛభారత్ కోఆర్డినేటర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ అమలు.

## సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక క్యాంపుల నిర్వహణ. స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క.




**ములుగు జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 17, (పల్లె వెలుగు** మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుదవారం ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ల తో కలసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబము, గ్రామము రాష్ట్రము, దేశం సౌభాగ్యంగా ఉంటుందని, నిపుణుల వైద్య బృందాలతో గ్రామాలలోకి వస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని , వైద్య పరీక్షలతో పాటు అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టాలని అధికారులను సూచించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్లో అలవాట్లలో మార్పుల వల్ల మనుషుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని దీనిని నివారించడానికి పోషకాహార ప్రాముఖ్యతను ప్రజలలోకి తీసుకుపోవాలని వైద్య సిబ్బందిని కోరారు. ఈ సందరరేగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లతో ప్రతి మండలంలో ఐదు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని దానితోపాటు అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లలో వైద్య శిబిరాలను ఈ నెల 17వ తారీఖు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు జిల్లా మొత్తం 65 క్యాంపు లతో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు.ఈ వైద్య శిబిరాలలో గుండెపోటు, మధుమేహము, థైరాయిడ్, దీరకాలిక కిడ్నీ సంబంధిత వ్యాధులు కంటి చర్మ సమస్యలు, గరిణీ స్త్రీల సమస్యలు వ్యాధి నిరోధక టీకాలు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందరరేగా జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ ఉచిత వైద్య శిబిరాలకు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నుండి నిపుణులైన గైనకాలజిస్ట్ సైక్రియాసిస్ట్ ఈ ఎన్ టి జనరల్ మెడిసిన్ డెర్మటాలజిస్ట్ డెంటల్ వైద్య నిపుణులను పంపిస్తున్నామని వైద్య ఆరోగ్య శిబిరాలలో వైద్య పరీక్షలతో పాటు ఎవరైతే మహిళలకు శస్త్ర చికిత్సలు పడతాయో, వారిని రెఫర్ చేసి ప్రధాని ఆసుపత్రి ములుగు లో శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ స్వర? కుమారి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్, ప్రధాన ఆసుపత్రి వైద్య నిపుణులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్ డెమో సంపత్, డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పాయ ప్రవాహం నుండి సురక్షితంగా బయటపడ్డ 20 మంది కూలీలు.

### జెసిబి సహాయంతో ట్రాక్టర్ వెలికితీత.

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17 ( పల్లెవెలుగు** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం శివారు మంగపేట రోడ్ లోని మిర్చి తోటల లంకల పైకి కూలీలతో, బుధవారం ఉదయం పూట కూలీలతో వెళ్లిన ట్రాక్టర్ తిరుగు ప్రయాణంలో బుధవారం సాయంత్రం మార్గమధ్యంలో ఉన్న గోదావరి పాయకు ఒక్కసారిగా వరద పెరగటంతో వరదలో ట్రాక్టర్ చిక్కుకుపోయింది. ట్రాక్టర్ డ్రైవరు సిబ్బంది చాకచక్యంగా, సుమారు నడుము లోతు ప్రవాహంతో ఉన్న, గోదావరి పాయ ఆవలి ఒడ్డు కు సురక్షితంగా కూలీలను దాటించారు.. సేకరించిన వివరాలు ప్రకారం... మండలంలోని ఉప్పెడు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన ఒక రైతు మిర్చి తోట వేసేందుకు మల్చింగ్ షీటు రైడర్ పరిచేందుకు కూలీలను ఉదయం ట్రాక్టర్ ఎక్కించుకొని మోకాలి లోతులో ప్రవహిస్తున్న పాయ దాటి తన లంకలోకి వెళ్ళారు. గోదావరి నీటి మట్టం మంగళవారం నుండి తగ్గుముఖం పట్టి బుధవారం మధ్యాహ్నం నుండి ఒక్కసారిగా వేగంగా వరద పెరగడంతో వెంకటాపురం పాయకు, దానవాయిపేట, మరికల లంకల వద్ద నుండి పాయగుండా సుమారు పది కిలోమీటర్ల వరకు ప్రయాణించి, పాలెం మొత్త వద్ద గోదావరిలో కరుస్తుంది. అయితే మంగళవారం నుండి అవతల గోదారిలంకలలో సోమవారం నుండి వరద కారణంగా పనులను నిలిపివేశారు. గోదావరి ప్రవాహం తగ్గిపోవడంతో రైతులు ప్లాస్టిక్ పైపులు, మల్చింగ్ సీట్లు పరిచే వ్యవసాయ పనులకు బుధవారం ఉదయం నుండి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ పనులు ముగించుకొని, వస్తుండగా సాయంత్రం వేళ ఆకస్మికంగా గోదావరి పాయ పెరిగిపోయింది. దీంతో ట్రాక్టర్ దిగబడిపోవడంతో, చాకచక్యంగా కూలీలను దాటించారు. ట్రాలీ తో ఉన్న ట్రాక్టర్ దిగబడి పోవడంతో జెసిబి సహాయంతో బుధవారం పొద్దుపోయే వరకు శ్రమపడి ట్రాక్టర్ ను కూడా వెలికి తీసినట్లు సమాచారం. సురక్షితంగాబయటపడటంతో,, రైతులు ఊపిరి పీల్చుకున్నారు.





## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17 ( పల్లెవెలుగు )** గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి వివిధ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ అండ్ బి, పి ఆర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్ డబ్లు ఎస్ తదితర శాఖ లలో చేపట్టిన నూతన పనులను, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి నెల త్రాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించుకుని ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో 100% టాయిలెట్ , త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం పై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ విభాగాలు తక్షణ కృషి చేయాలని అన్నారు. విద్యాశాఖ అధికారుల తో సమావేశాలు నిర్వహించి ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 17( పల్లె వెలుగు) :** కొత్ర గ్రామంలో మన ప్రియతమ ప్రధాని గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన జెండా ఆవిష్కరణ బూతు అధ్యక్షుల, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు జూలూరు బాలస్వామి, బూత్ అద్యక్షులు బూత్కూరి పరమేష్ మాదిగ, జంగయ్య ముదిరాజ్, బలరాం యాదవ్, పార్టీ కార్యకర్తలు గుండ బాలకృష? తవిటి జంగయ్య, పొనుగోపి కృషా?రావు,వసంతపు రాములు, కొండల్ రెడ్డి , బక్కయ్య, పసుల శ్రీను, మేకల వెంకటస్వామి, బుసరాజుచందు,తిరుపతయ్య, కొండల్, శ్రీను, కృష?, గువ్వ యాదయ్య, హరీష్, షాంపూరి కృష?, కార్యకర్తలు,యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య



**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ సెప్టెంబర్ 17( పల్లె వెలుగు) :** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీలో అప్పుల బాధ భరించలేక ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వెల్లండ మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. భార్య రజిత తెలిపిన వివరాల ప్రకారం బొల్లంపల్లి గ్రామానికి చెందిన కానుగుల జంగయ్య ( 42) అనే యువకుడు వెల్దండ మండల కేంద్రంలో ఓ షాపు అద్దెకు తీసుకొని వెల్డింగ్ పనితో పాటు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టినప్పటికీ కొన్నాళ్లుగా వ్యవసాయంలో నష్టాలు రావడంతో సుమారు నాలుగు లక్షల మేరకు అప్పులు ఉన్నాయి. అప్పుల బాధతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి పెంచుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం పొలం దగ్గరికి వెళ్లి వరి చేనుకునీళ్లు పెట్టి వస్తానని చెప్పి పొలంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## ఘనంగా వెల్దండలో విశ్వకర్మ జయంతి వేడుకలు



**వెల్దండ సెప్టెంబర్ 17 పల్లెవెలుగు దినపత్రిక:** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, దైవ శిల్పి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు వెల్దండ మండల కేంద్రంలో విశిష్టంగా నిర్వహించారు. ఈ స్వామివారి ఊరేగింపులో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక సందేశం అందించారు. ఈ సందరరేగా చారి మాట్లాడుతూ విశ్వకర్మ బ్రహ్మ దేవుని కుమారుడని విశ్వాసం ఉంది. ఇంజనీర్లు, వాస్తు శిల్పిలు, చేతివృత్తుల వారు ఆయనను ఆరాధిస్తారని హిందూ పురాణాల ప్రకారం దేవతల కాలంలో ద్వారక, ఇంద్రప్రస్థ వంటి నగరాలను నిర్మించారని అన్నారు. అనంతరం బ్రహ్మగిరి దేవాలయ ప్రాంగణంలో యజ్ఞ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేయు అధ్యక్షుడు.మిరియాల రాజయ్య, పరిపూరా?చారి, కమ్మరి చెన్నయ్య, కాసోజు పాండు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కొయ్యల పుల్లయ్య, కొమ్ము అంజయ్య, మట్ట భరత్, విశ్వకర్మ భక్తులు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17, ( పల్లెవెలుగు** ఐడిఓసి నిర్మాణ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవనం ను కలియ తిరుగుతూ స్టేట్ బోర్డు ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, వీడియో కానారేన్స్ హాలు, ఇతర శాఖల అధికారులకు కేటాయించే గదులను పరిశీలించారు. ఈ ఈ ఆర్ అండ్ బి కలెక్టర్ కు వివరించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా గ్రానైట్, ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ మ్యాన్ పవర్ ను పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఎంట్రన్స్ వద్ద రెడ్ సెల్ తో రోలింగ్ చేయించి సుందరీకరణ పనులు చేయాలని చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి శ్యామ్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్, 2వ తేదీ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డులలో చెత్త లేకుండా తొలగిస్తాం

**గత ప్రభుత్వం ఘనవ్యర్థాల నిర్వహణ ను నిర్లక్ష్యం చేసింది**

**కూటమి ప్రభుత్వ వచ్చే నాటికి రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయి**

**ఇంతవరకు 83 లక్షల టన్నుల ఘన వ్యర్ధాలను నిర్వహణ చేసాం**

ఏలూరు,చీఫ్ బ్యూరో సెప్టెంబర్, 17 పల్లెవెలుగు రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ బుధవారం ఏలూరు లో పర్యటించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ముందుగా పోణంగిలోని ఘన వ్యర్ధాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఘన వ్యర్ధాల నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, అక్టోబర్, 2వ తేదీ నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్తను పూర్తిస్థాయిలో నిర్వహణ చేసి తొలగించాలన్నారు. గత ప్రభుత్వం చెత్త మీద ప్రజల నుండి పన్ను వసూలు చేసి, కనీసం చెత్తను తొలగించలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయాయన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని, మచిలీపట్టణం లో స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ పేరుకుపోయిన చెత్తను పరిశీలించి రాష్ట్రంలోని డంపింగ్ యార్డుల పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించేందుకు నిర?యం తీసుకున్నారన్నారు. రోజుకి 35 వేల టన్నుల నుండి 50 వేల టన్నుల వరకు చెత్తను తొలగించాలని ప్రణాళికలతో ముందుకు వెళ్ళమని, తమ ప్రభుత్వం ఇంతవరకు 83 లక్షల టన్నుల చెత్తను తొలగించిందని, అక్టోబర్, 2 వ తేదీ నాటికి మిగిలిన 2 లక్షల టన్నుల చెత్తను నిర్వహణ చేసి తొలగించడం జరుగుతుందన్నారు. ఇది డంపింగ్ యార్డులలో భూమి పైన కనిపించే చెత్త మాత్రమేనని, భూమిలోపల మరో 15 లక్షల టన్నుల వరకు చెత్త ఉంటుందన్నారు. దీనిని నవంబర్ నెలాఖరు నాటికి తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు నగరంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 వేల టన్నుల చెత్త నిల్వలు ఉన్నాయని, ఇంతవరకు 36 వేల టన్నుల చెత్తను నిర్వహణ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోజుకు 900 టన్నుల చెత్తను నిర్వహణ చేసి తొలగిస్తున్నారని, దానిని 1200 టన్నులకు పెంచాలని కాంట్రాక్టర్ కు సూచించడం జరిగిందన్నారు. అక్టోబర్, 2వ తేదీ నాటికి ఏలూరు డంపింగ్ యార్డులో చెత్త నిల్వలు లేకుండా ఉండాలని మునిసిపల్ అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య (చంటి) మాట్లాడుతూ గత ప్రభుత్వం డంపింగ్ యార్డులో వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహణ చేయకుండా కాల్చి, పర్యావరణానికి విఘాతం కలిగించడంతోపాటు ఈ ప్రాంత ప్రజలు కాలుష్యం బారిన పడేలా చేశారన్నారు. తమ ప్రభుత్వం ఘన వ్యర్థాలను శాస్త్రీయం నిర్వహణ చేసి, అనంతరం వచ్చే బయో సోయిల్ పంటలకు ఎరువులుగా వినియోగించుకునేలా



చేస్తున్నామన్నారు. మిగిలిన వ్యర్ధాలను నగరపాలక సంస్థ వారు తొలగిస్తున్నారన్నారు. ఏలూరులో టిడ్కో గ ృహాల సమస్యలను మంత్రి ద ృష్టికి తీసుకువెళ్ళమని, వెంటనే పరిష్కార మన్నారన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు డంపింగ్ యార్డ్ లో ఉన్న ఘన వ్యర్ధాలలో 63 శాతం నిర్వహణ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆశయాలమేరకు అక్టోబర్, 2వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఘన వ్యర్థాల నిర్వహణ చేసి డంపింగ్ యార్డులో చెత్త నిల్వలను పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు. మంత్రి వెంట ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, స్థానిక కార్పొరేటర్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17, ( పల్లెవెలుగు బుదవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణం లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం మంత్రి అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## మహానందిలో ఘనంగా పీఎం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



మహానంది సెప్టెంబర్ 17 పల్లెవెలుగు – ప్రపంచానికి అభివ ృధి అంటే ఏమిటో చూపించిన ఘనత పీఎం నరేంద్ర మోడీకే దక్కుతుందని బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు శివ నరసింహ గౌడ్ పేర్కొన్నారు.మహానందిలో బీజేపీ మహానంది మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పీఎం నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ముందుగా శ్రీ కామేశ్వర సహిత మహానందీశ్వర స్వామివారి దర్శించుకుని మోడీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు శివ నరసింహ గౌడ్ మాట్లాడుతూ మేడ్ ఇన్ ఇండియా,ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచాలు సగర్వంగా భారతదేశం వైపు చూపేలా చేశారన్నారు.ప్రజల కోసం నిరంతరం కృషిచేసే ప్రధాని దొరకడం అద ృష్టం అన్నారు.సబ్కా సాత్, సబ్కా వికాస్,వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా మోడీ పరిపాలన కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహానంది మండల సేవ పక్వాడ్ కన్వీనర్ పడకండ్ల నాగేశ్వరరావు,గోపవరం సొసైటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి,జనసేన నాయకులు మహేశ్వరయ్య,మురళి, ప్రసాద్,బీజేపీ నాయకులు సుబ్బారెడ్డి, సురేష్,ప్రసాద్ గౌడ్,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రభుత్వ స్థలం అంటూ గాలికి పోయే ప్లెక్సీ ఏర్పాటు



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 17 ( పల్లెవెలుగు ) పలు పత్రికలో ప్రచురితమైన భూ బకాసురులను పుట్టించేది అవినీతి అధికారులే.. అన్న వార్త రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం స ృష్టించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ వార్తకు సంబంధించి రంగసముద్రం పంచాయితీ నర్సింగపల్లి సర్వే నెంబర్ 622 లోని 0.34 సెంట్ల ప్రభుత్వ స్థలంలో బుధవారం ఎట్టకేలకు రెవిన్యూ వాళ్లు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ స్థలం, ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం అంటూ రెండు కర్రల సహాయంతో ప్లెక్సీ బిగించారు. ఎన్నో ఒత్తిడిలు, అపోహలు, అనుమానాల మధ్య, ఆపసోపాలు పడుతూ విలేఖరులు బోర్డు పెట్టాల్సిందే అని గట్టిగా పట్టు పట్టడంతో వార్త ప్రజల్లోకి వచ్చిన వారం రోజులకు ఏర్పాటు చేశారు. విధిలేక తప్పని పరిస్థితుల్లో తూ..తూ..మంత్రంగా ప్లెక్సీ ఏర్పాటు చేశారని గాలి, వర్షం వస్తే ఈరోజే ఆ హెచ్చరిక బోర్డు నామరూపాలు లేకుండా కనపడకుండా పోతుందని ప్రజలు రెవిన్యూ అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. సర్వే నెంబర్ 415 లో వున్న భూమికి ఎన్ఓసీ తీసుకొని సర్వేనెంబర్ 622 లో బోరు, కరెంటు ట్రాన్స్ఫార్మర్ బిగించడం జరిగిందని, వీటిని కూడా తొలగించాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ను, రెవిన్యూ వారిని ప్రజలు కోరుతున్నారు. వర్షానికి, గాలికి చెక్కు చెదరకుండా ఉండేలా ఇనుప బోర్డును ఏర్పాటు చేయాలని, చిత్తశుద్ధితో ప్రభుత్వ ఆస్తులను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్లో అధునాతన పాల్ లాబ్



మహానంది, సెప్టెంబర్ 17 పల్లెవెలుగు – మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపి మోడల్ స్కూల్లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పర్సనలైజ్డ్ అడాప్టివ్ లర్నింగ్ ల్యాబ్ ను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తమ నేర్చుకునే శైలికి,సామర్థ్యాలకు అనుగుణంగా, తాము కోరిన వేగంతో చదువుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు.ఈ ల్యాబ్ లో 30 అధునాతన కాన్ఫిగరేషన్ గల టాబ్ లు, హెడ్ఫోన్లు విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు.ఈ ల్యాబ్ 6వ తరగతి నుండి 9 వరకు విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. తెలుగు,ఇంగ్లీష్,గణితం వంటి ప్రధాన విషయాలను వ్యక్తిగత అభిరుచులకు తగ్గట్లుగా సులభతరంగా నేర్చుకోవచ్చు అన్నారు.పాల్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు వ్యక్తిగతంగా నిర్దేశిత మార్గాల్లో అభ్యాసం,వీడియో పాఠాలు, తక్షణ ఫీడ్బ్యాక్ లాంటి శిక్షణ అందుతుందని తెలిపారు.పాల్ ల్యాబ్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని,బాగానేర్చుకునేఅవకాశాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీకాళికా మాతా ఆలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ జయంతి



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17 పల్లెవెలుగు ఆళ్లగడ్డ స్థానిక విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం జయంతి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు లోకేష్ ఆచారి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు విజయ్ కుమార్ ఆచారి మాట్లాడుతూ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి నిర్వహించాలని అన్నారు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ 4 యుగములలో దేవతలకు కావలసిన అనేక భవనములు ఇంద్రసభ మయసభ పుష్పక విమానము మరెన్నో గొప్ప కట్టడాలు నిర్మించి ఇచ్చారన్నారు స్వామి వారసులుగా మను. మయ. తష్ట. శిల్పి. విశ్వగ్న. అను విశ్వబ్రాహ్మణులు జన్మించారు శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగల ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం యావత్ విశ్వకర్మ సమాజానికి శుభ పరిణామం అని అన్నారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రాచారి. ఉపాధ్యక్షుడు క ృష?మాచారి. గౌరవ అధ్యక్షుడు పెద్ద సుబ్బయ్య ఆచారి. రవికుమార్ ఆచారి. సభ్యులు బి వీరేంద్రచారి. బి గోపాల్ ఆచారి. వి శ్రీనివాసులు ఆచారి. రామభద్రయ్య ఆచారి. యాడికి గోపాల్ ఆచారి. ఎం సురేష్ ఆచారి. చింతకుంట ఓబయ్య ఆచారి. వి మోహనా చారి. జి సుబ్బయ్య చారి. సుబ్రహ్మణ్యం ఆచారి.కే పుల్లయ్య ఆచారి. కే శివకుమార్ ఆచారి. బి పుల్లయ్య ఆచారి. డి బద్రి ఆచారి. నల్లగట్ల గోవిందయ్య ఆచారి. కంబాలదిన్నె ఓబయ్య ఆచారి. బ్రహ్మయ్య ఆచారి. డి హరిక ృష? ఆచారి. సత్యనారాయణ చారి. మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ. ఉపాధ్యక్షురాలు దురగడ్డ సావిత్రి మరియు మహిళా కమిటీ సభ్యులు జ్యోతి. వరలక్ష్మి. యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈనెల 22 నుండి కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు : అధ్యక్షుడు దుర్గడ్డ రవీంద్ర చారి

ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17పల్లెవెలుగు ఆళ్లగడ్డ స్థానిక విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారి అధ్యక్షతన కమిటీ స మావేశం జరిగింది. ఈ సమావేశంలో రవీంద్ర చారి మాట్లాడుతూ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఆశ్వీజ శుద్ధ పాద్యమి ఈనెల 22 సోమవారం నుండి వచ్చే నెల అక్టోబర్ 3 శుక్రవారం వరకు జరుగుతాయని అన్నారు. ఉపాధ్యక్షుడు క ృష?మాచారి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవములలో ప్రతిరోజు సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహిస్తున్నామన్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ మాట్లాడుతూ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు మహిషాసుర మర్దిని నిర్వహిస్తున్నామన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు విజయ్ కుమార్ ఆచారి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవములు అందరి సహాయ సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆళ్లగడ్డ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు కే రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ కాళికామాత దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఆశ్వీజ శుద్ధ పాద్యమి సోమవారం అమ్మవారి కలశ స్థాపనతో ప్రారంభమై 29వ తారీకు మూలా నక్షత్రం పురస్కరించుకొని అమ్మవారి బిందెసేవ కార్యక్రమం పట్టణంలోని ప్రతి విశ్వబ్రాహ్మణుడి ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారని 30న దుర్గాష్టమి 2వ తారీకు విజయదశమి విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ సాయంత్రం నాలుగు గంటలకు సెమీ దర్శనం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అమ్మవారి గ్రామోత్సవం మరియు మూడవ తారీకు అమ్మవారి వసంతోత్సవం మధ్యాహ్నం మహా నివేదన కార్యక్రమంతో ముగుస్తాయని అన్నారు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు మరియు ఆధ్యాత్మిక వక్తల చేత ప్రవచనాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమాలకు 22వ తారీకు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివ ృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొంటారని 24న తెలంగాణ రాష్ట్రం నందికొండ పీఠాధిపతులు డాక్టర్ శ్రీకాంత్ ఇంద్ర స్వామి వారు విచ్చేయుచున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## విద్యుత్ కాంట్రాక్టర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి.



కేసముద్రం, సెప్టెంబర్ 17 పల్లెవెలుగు విద్యుత్ శాఖకు సంబంధించిన పనులను చేపట్టే కాంట్రాక్టర్లు మంగళవారం నుంచి సమ్మెకు దిగారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మాట్లాడుతూ 2021 సంవత్సరంలో ఎస్ఎస్ఆర్ రేట్లు పెంచుతామని చెప్పారని, కానీ ఇప్పటివరకు పెంచలేదన్నారు. సరికదా స్టాక్ మెటీరియల్ రేట్లను పెంచారని, కొన్ని నాన్ స్టాక్ రేట్లు పెంచలేదన్నారు. దీంతో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. ఎస్ఎస్ఆర్ రేట్లు 40 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. రోజుకో కొత్త నిబంధనలు పెట్టి కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నాన్ స్టాక్ మెటీరియల్ రేట్లు సవరించాలని, ఏనెల ఎల్ఓసి ఆనెలలోనే 15 రోజుల లోపల ఇవ్వాలని, దీర్ఘకాలికంగా అడుగుతున్న సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కారణంగా ఈ నెల 16 నుంచి తామంతా పనులను నిలిపివేసి సమ్మెకు దిగుతున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పనులను చేపట్టబోమని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ల సర్కిల్ ప్రసిడెంట్ బందు సైదులు, డివిజన్ ప్రసిడెంట్ కుమార్, కొమ్మాల్ రెడ్డి, గుగులోత్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మెగా డీఎస్సీలో 1063 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు : జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరు,చీఫ్ బ్యూరో సెప్టెంబర్, 17 : మెగా డీఎస్సీ లో ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాల స్వీకరణకు అభ్యర్థులను తీసుకువెళ్లేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం మెగా డీఎస్సీ లో ఎంపికైన అభ్యర్థులకు అమరావతికి ప్రయాణ ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మెగా డీఎస్సీ లో 1063 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, జోనల్ పోస్టులకు సంబంధించి ఈ జిల్లా వాసులు 83 మంది ఉన్నారని, మొత్తం 1146 మంది అభ్యర్థులు ఈ జిల్లాకు చెందిన వారు ఉన్నారని, వారికి ఈనెల 19వ తేదీన అమరావతి లో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులతో పాటు మరో మనిషి తోడుగా ఉండేలా మొత్తం 2292 మందిని ఏలూరు నుండి అమరావతి తీసుకువెళ్ళి, తిరిగి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకువచేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థులు, వారిని అనుసరించేవారికి ఏలూరులో వారికి బస చేసేందుకు ఏర్పాట్లు చేయాలనీ 18వ తేదీ రాత్రి ఆహారం, 19వ తేదీ ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించి కార్యక్రమానికి తీసుకువెళ్లాలని, అనంతరం కార్యక్రమం పూర్తి ఐన తరువాత తిరిగి ఏలూరు తీసుకురావాలన్నారు. ఇందుకు అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలనీ, ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, సమగ్ర శిక్షా పథకం ఏపి ఓ పంకజ్ కుమార్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా అధికారి డా. రాజీవ్, జిల్లా ప్రజారవాణాధికారి ఎస్.కె. షబ్నమ్, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# ఆర్.సి.యం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టుల అక్రమాల పై విచారణ వేగవంతం చేయాలి

**ఆర్.సి.యం ఎయిడెడ్ పోస్టుల్లో జాయినింగ్ ఆర్డర్స్ తారుమారు చేసి ట్రెజరీలను సైతం మోసం చేసి మతమార్పిడి చేసిన మేనేజ్మెంట్ సభ్యులైన జాన్సన్ చెట్టుర్, సంబటూరు సురేష్, తలారి బాలరాజు, దళారులైనా ప్రభుత్వ లెక్చరర్ కమలాపురం బాలరాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంబటూరు రవీంద్రబాబు**

**ఆర్జెడి శ్యామల్,అప్పటి ప్రస్తుత విద్యాశాఖ అధికారులు సెలక్షన్ సభ్యుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి**

**పిడిఎస్ యు ఏఐఎస్బి పి ఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన**

కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 17 పల్లెవెలుగు విద్యా సంవత్సరం 2024%--%2025 లో ఆర్ సిఎం ఎయిడెడ్ మేనేజ్మెంట్ వారు 24మంది ఉపాధ్యాయ నియామకాలను నిర్వహించే క్రమంలో ప్రభుత్వ ఉత్తర్వులు,జీవోలను విద్యాశాఖ ప్రొసీడింగ్స్,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలను పూర్తిగా ఉల్లంఘించారని వాటిపై విచారణ జరపాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాలుగా అనేక వినతి పత్రాలు ఫిర్యాదులు చేసిన నిద్రమత్తులో ఉన్న పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శ్యామల్, డీఈవో శంషుద్దీన్ వైఖరి నిరసనగా బుధవారం పిడియస్ యు,ఎఐఎస్ బి,పిఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కార్యలయం ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా అంకన్న, సుబ్బారాయుడు,జయవర్ధన్ లు మాట్లాడుతూ.. హైకోర్టు అనుమతించిన 24 నియామకాలు మాత్రమే జరగవలసిన సందఠరేలో, మేనేజ్మెంట్ వారు డయాసిస్ అధికారులు. ఫాదర్ జాన్సన్ చెట్టూరు ( డిప్యూటీ జనరల్ మేనేజర్), ఫాస్టర్ తలారి బాలరాజు (వికార్ జనరల్),ఫాస్టర్ సంబటూరు సురేష్ ( డయాసిస్ కోశాధికారి), మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బాలరాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంబటూరు రవీంద్రబాబు సహకారంతో సుమారు 6 కోట్లు నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థుల నుండి వసూలు చేసి అవినీతిలో నిమగ్నమయ్యారు.ఇందులో అప్పటి ప్రస్తుత విద్యాశాఖ అధికారులు అయినా అనురాధ, మీనాక్షి,రాజగోపాల్ రెడ్డి, శామ్యూల్ పాత్ర కూడా ఉందని ఇది తెలిసిన జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ మౌనం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నకిలీ పోస్టు ఐడీలు స ృష్టించి, సంబంధిత ఎంఈఓలు మరియు హెచ్ఎంలతో కలిసి ట్రెజరీలకు తప్పుడు బిల్లులు సమర్పించి జీతభత్యాలు పొందారు.జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆర్జెడి ( ఆర్ జె డి ) కార్యాలయ సిబ్బంది మరియు ప్రభుత్వ అధికారులు ఈ అక్రమాలకు పాలుపంచుకొని సహచర నిందితులుగా వ్యవహరించారు. అందుకు నిదర్శనమే పివీ వసంతకుమారి స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ సెయింట్ జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్ నందు నూతనంగా అవకాశం ఇచ్చిన ఈమె గతంలో బీసీ బీ నుండి బీసీసీగా కన్వర్ట్ చేసి కొత్త ఉపాధ్యాయ నియామకం చేసి ఉన్నారు. అలాగే అనకర్ల ఓబులమ్మ ఇండియన్ హిందూ మాదిగ నుండి కన్వర్టెడ్ క్రిస్టియన్ గా మార్చి అదే పాఠశాలలో బయాలజీ టీచర్ పోస్టు ఇచ్చి ఉన్నారు.పై ఇద్దరినీ హిందూ మతం నుంచి క్రైస్తవ మతం లోనికి మతమార్పిడి చేసినట్లు తమరికి విన్నవిస్తున్నాను.విద్యార్థులు లేని లేదా మూసివేసిన పాఠశాలలకు పోస్టులు కేటాయించడం.రోస్టర్ పాయింట్లను తారుమారు చేయడం.బీసీ-సి రోస్టర్ కొరకు మతమార్పిడులను ప్రోత్సహించడం.తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా ఎంపికలు చేయించడం.మేనేజ్మెంట్ బంధువులు, అనుకూలుల కోసం ఉత్తర్వులను మార్చి సౌకర్యవంతమైన పాఠశాలల్లో పోస్టులు ఇవ్వడం జరిగిందని సంబంధిత ఆర్ సి ఎం మేనేజ్మెంట్ సభ్యులు, డయాసిస్ అధికారులు, సంబటూరు రవీంద్ర బాబు, లెక్చరర్ బాలరాజు మరియు విద్యాశాఖధికారుల పై తక్షణమే %ఖీ×=% నమోదు చేయాలని లేకపోతే మరింత ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ యు,ఎ ఐఎస్ బి,పిడియస్ యు, ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్, సురేంద్ర, పండు,శివ, మణికంఠ, సుబ్రహ్మణ్యం, కిషోర్, మహమ్మద్ భాష, శ్రీనివాసులు రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం




పల్లెవెలుగు సెప్టెంబర్ 17, వెలుగోడు:తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానంలో భాగంగా రాయలసీమ జోన్ ప్రథమ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన సందఠరేగా వెలుగోడు లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయుడు జె. నూర్ల మిన్‌కు పాఠశాల యాజమాన్యం మరియు వెలుగోడు టిడిపి నాయకులు ఘన సన్మానం చేశారు ఈ సందఠరేగా టిడిపి క్లాస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్ , లిటిల్ ఏంజెల్స్ స్కూల్ యాజమాన్యం ఇమ్మానియేల్ సార్ , బ ృందావనం స్కూల్ యాజమాన్యం ఫయాజ్ ఖాన్ సార్ , పెద్దవలి , బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులకు లిటిల్ విద్యార్థుల చేయూత.




వెలుగోడు సెప్టెంబర్ 17 సోచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సేవా సంస్థకు, అంధ విద్యార్థుల విద్యాభివ ృద్ధి కోసం, వెలుగోడు పట్టణ లిటిల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు, చిన్నారులు చేయూత అందించారు. అంతకుముందు పాఠశాలలో ఆ ఫౌండేషన్ చెందిన అంధ విద్యార్థులు పాఠశాలలో సాంస్క ృతిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రుల, బంధువుల వద్ద నుండి సేకరించిన 61 286 రూపాయలను ఫౌండేషన్ ప్రతినిధులకు పాఠశాల కరస్పాండెంట్ చేతుల మీదుగాఅందించారు. ఈ సందఠరేగా తమ ఫౌండేషన కు సహా సహకారాలు అందించిన పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్, ఏవో ప్రశాంత, హెచ్ఎం అనిల్, పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులు తల్లిదండ్రులకు, తమ క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నూరుల్అమిన్, రిచి తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారంతో మహిళ ఆరోగ్యానికి రక్ష

### ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషణ్ మా కార్యక్రమాలు



మహానంది సెప్టెంబర్ 17( పల్లెవెలుగు - పౌష్టిక ఆహారమే మహిళ ఆరోగ్యానికి రక్షణ అని ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు.మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని ఆయుష్మాన్ భారత్ విలేజ్ హెల్త్ క్లినిక్ యందు పీహెచ్ఎన్ అమినాబి,ఐసీడీఎస్ హెల్త్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ్ మా - స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషణ్ మా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.స్థూలకాయం నివారణ,బాల్య దశ,సంరక్షణ, విద్య, గ్రామీణ శక్తికి మార్గం,శిశు,చిన్న పిల్లలకు ఆహార అలవాట్లు,తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గిడ్డమ్మ, ఏఎన్ఎం తులసి, ఎం ఎల్ హెచ్ పి వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఖైరున్,లక్ష్మీదేవి, గఠిణోలు, బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు తాసిల్దార్ కు ఆహ్వానం



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17 పల్లెవెలుగు దసరా శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికలను ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులకు అందజేసి ఉత్సవాలకు ఆహ్వానం పలికారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ని కూడా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవి శెట్టి హరీష్ బాబు, సంఘ నాయకులు ఆహ్వానించారు.

## ఆళ్లగడ్డలో నేటి నుండి దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్




ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17 పల్లెవెలుగు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో 2.0 విధానాన్ని రద్దు చేయాలని 18,19,20 వ తేదీలలో పెన్ డౌన్ కార్యక్రమం చేపడుతున్నట్టు ఆళ్లగడ్డ స్టాంప్ రైటర్స్ అండ్ స్టాంప్ వెండర్స్ ఆళ్లగడ్డ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బండి లూకయ్య, అధ్యక్షులు సంజీవ రాయుడు తెలిపారు. ఈ 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి,పిడిఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేటు అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజలు కు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. ప్రభుత్వం ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెన్ డౌన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ విషయమై ఆళ్లగడ సబ్ రిజిస్టారు ఎం చైతన్య రాయల్ కు విన్నతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ దస్తావేజులేఖర్లు అండ్ స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు పాల్గొన్నారు. కావున ఈ మూడు రోజులు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## ఆళ్లగడ్డలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం




ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17పల్లెవెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని సంత మార్కెట్లో బుధవారం స్వఛతాహి సేవా కార్యక్రమం కింద మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ ఆదేశాల మేరకు సంత మార్కెట్లో పారిశుద్ధ్య కార్మికులతో గార్బేజ్ అంత క్లియర్ చేయించమన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆనంద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతమార్పిడి చేసి ఉద్యోగాలు పంచిన ఆర్సిఎం డయాసిస్ యాజమాన్యం

**మతమార్పిడి చేసిన అనకర్ల ఓబులమ్మ మరియు పివీ వసంత కుమారీ లను వెంటనే అరెస్ట్ చేయాలి**

**ఈరోజు పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆఫీస్ నందు. ఆర్ సి ఎం ఉపాధ్యాయ పోస్టులు అక్రమాలకు పాల్పడిన వారి పైన వినతి పత్రం సమర్పించి అనంతరం ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్, రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు,మాట్లాడుతూ అవినీతి అక్రమమాలకు పాల్పడుతున్నారని వారి పైన విచారణ జరిపించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం**

కడప ఇంచార్జ్ సెప్టెంబర్ 17 పల్లెవెలుగు కడప జిల్లా ఉలిక్కిపడే వార్త బయటపడిందని టీచర్ ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేస్తూ, మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపణలు విపరీతంగా గుసగుసలాడుతున్నాయి. నియామకాల ముసుగులో జరుగుతున్న ఈ రహస్య కుతంత్రం ప్రజల్లో ఆగ్రహం రగల్చేస్తోందని హిందువులను క్రైస్తవ మతంలోకి మార్చి ఉద్యోగాలుబీసీ-బీ వర్గానికి చెందిన పీ.వి. వసంతకుమారిని మతం మార్పించి బీసీ-సీ కోటాలో టీచర్ ఉద్యోగం ఇచ్చారు.నియామకానికి మూడు నెలల ముందు అనకర్ల ఓబులమ్మను కూడా హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోకి మార్చి బీసీ-సీ కింద నియామకం కల్పించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు వీరికి సహకరించిన అప్పటి డీఈవోలు అనురాధ, మీనాక్షి మరియు డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, ఏడి మునీర్ ఖాన్ జూనియర్ అసిస్టెంట్ నిఖిలేష్ ,సాయి లను విచారించి వెంటనే అరెస్టు చేయాలని ఈ సందఠరేగా వారు ప్రభుత్వాన్ని కోరారు ఇంతటితో ఆగకుండా, రెండో జాబితాలో మరింతమందిని మతం మార్చి ఉద్యోగాల వలలో బంధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు తెలిపారు

**ప్రజల్లో ఆగ్రహం, ప్రభుత్వం మౌనమేనా?** ఉద్యోగం పేరుతో భవిష్యత్తు కోసం పోరాడుతున్న నిరుద్యోగుల కలల్ని నాశనం చేస్తూ వారిని మతమార్పిడులకు గురిచేయడం రాజ్యాంగ విరుద్ధమని ప్రజలు మండిపడుతున్నారని ఈ సంఘటనలు వెలుగులోకి రావడంతో నిరుద్యోగులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఈ అక్రమాల వెనక కడప డయాసిస్ డిజియం ఫాదర్ చెట్టూరు జాన్సన్, డయాసిస్ ప్రొక్రేటర్ ఫాదర్ సంబటూరు సురేష్ మరియు ప్రభుత్వ అధికారులు ఉన్నారని వారిపై ప్రత్యేక దర్యాప్తు చేసి, విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడిన ఈ కుట్రపై చర్యలు తీసుకోవాలని ప్రజలు గళమెత్తుతున్నారు. ఈ ఉపాధ్యాయ పోస్టులో ఉపాధ్యాయుడైనటువంటి సంబుటూరు రవీంద్ర బీఈడీ కాలేజీ చదువుతున్నట్టు సెలవులపై ఉంటూ ఏనాడు కాలేజీకి వెళ్లకుండా మరియు కమలాపురం బాలరాజ్ కి ఎయిడెడ్ కాలేజీలో పనిచేసిన అనుభావాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ పద్ధతిలో రోస్టర్ ను తయారు చేయించి తమకు అనుకూలమైన వారికి ఉద్యోగాలు ఇప్పించిన వీరి అవినీతిపై మరియు వారి ఆస్తులపై విచారణ జరిపించాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆర్జేడి గారిని మరియు స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్ జె డి గారిని కోరుతున్నాం ఉద్యోగం కోసం ధైర్యంగా పోరాడుతున్న అభ్యర్థులని ఆశలతో మసకబార్చడం మాత్రమే కాదు, మతం మారితేనే ఉద్యోగం వస్తుందని బలవంతపెట్టే విధానమేంటి అంటూ అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారని ఉద్యోగం పేరుతో మతమార్పిడి చేసి ప్రజాస్వామ్యం పేరుతో మోసంచేసిన దీనికి బాధ్యులెవరో లోతుగా పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్ ,సుధాకర్ పాల్గొన్నారు.



## ఆర్.సి.యం ఏయిడెడ్ పాఠశాలల పోస్టుల వ్యవహారంలో న్యాయ విచారణ చేసి అక్రమాలను అరికట్టాలని ఆర్జెడి శ్యాముల్ గారికి

### విద్యార్థి యువజన ప్రజా సంఘాల ( పిఎస్ వైఎఫ్, ఏపీ, పిపిఏ)ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



కడప జిల్లా ఇన్చార్జ్ సెప్టెంబర్ 17 పల్లెవెలుగు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఆర్ సి ఎం ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి ఉద్యోగాల భర్తీల వ్యవహారంలో అక్కడి ఆర్ సి ఎం డీజిఎం జాన్సన్ చిట్టూరి మరి కొంతమంది బిషప్ హౌస్ ఫాదర్లు తమ తమ కుటుంబ సభ్యులకు ఏయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టులను సంతలో కూరగాయలను కొన్న విధంగా పోస్టులు అమ్మకం చేయడం జరిగిందని ఈ విషయాలపై వివిధ రూపంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేయడం జరిగిందని దీనిపై న్యాయ విచారణ జరపాలని బీసీ-సీ కింద ఇవ్వాల్సిన పోస్టులను ఓసీలకు మరి ఇతర కులస్తులకు కేటాయించడం దారుణమని ఎస్సీలు అయితే బీసీ-సీ కింద తప్పుడు కుల ద ృవీకరణ పత్రాలను పొంది ఉద్యోగంలో చేరడం కోసంలక్షల రూపాయలు జిల్లా విద్యాశాఖ అధికారులకు అప్పగించిన సంఘటనలు గతంలో జరిగాయని ఈ వ్యవహారంలో అప్పటి డీఈవోలు ప్రస్తుత డీఈవో శంషుద్దీన్ గత డి ఈ ఓ ఆఫీస్ ఎడి మునీర్ ఖాన్ డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి పై తగిన న్యాయ విచారణ చేసి కుల ధ్రువీకరణలతోపాటు టేట్ క్వాలిఫై ఆర్.సి.యం విద్యాసంస్థల్లో సీనియారిటీ తో పాటు విద్యా అర్హతలు కలిగిన సర్టిఫికెట్లు ఉండాలని అలా లేకుండా పోస్టులను ఇష్ట రాజ్యంగా మరొక కులస్తులకు క్రిస్టియన్ పోస్టులను ఇవ్వడం ఎంతవరకు న్యాయమని అలాగే డబ్బులను అధికారులకు ఎరగా వేసి సంపాదించిన ప్రతి పోస్ట్ పై న్యాయవిచారణ చేయాలని అలాగే ఉమ్మడి కడప జిల్లా వారికి కాకుండా చిత్తూరు జిల్లా వారికి నాన్ లోకల్ కింద పోస్టులు ఇప్పించిన జాన్సన్ చిట్టూరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి,వారు తయారు చేపించిన ఎస్ ఆర్ లను వెంటనే రద్దు చేయాలని న్యాయబద్ధంగా మరొకసారి ఎయిడెడ్ పోస్టుల పరీక్షను నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాన్ని క్రిస్టియానిటీకి సంబంధించిన నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టులనుకేటాయించాలని ఈ సందఠరేగా ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపల్లె భాస్కర్ పిఎస్వైఎఫ్ జిల్లా నాయకుడు బయన్న లు ఆర్జెడి శాముల్ గారికి ఆర్.సి.యం పోస్టుల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ చేయాలని వినతి పత్రం అందజేశారు

## దసరా ఉత్సవాలకు టిడిపి నాయకులు భార్గవ్ రామ్, భూమా జగద్విఖ్యాతి రెడ్డి కి ఆహ్వానం





ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 17 పల్లెవెలుగు ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దసరా సందఠరేగా ఈనెల 22 నుండి జరగనున్న శరన్నవరాత్రులకు టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు ఉపాధ్యక్షులు నిచ్చెనమెట్ల రామయ్య, ఆర్యవైశ్య కార్యనిర్వాహక అధ్యక్షులు బైసాని రవి ప్రకాష్ ఆలువాల శివచరణ్, శ్రీనివాసులు ఇతర సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ తప్పకుండా దసరా ఉత్సవాలకు హాజరవుతామని తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal
printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1
EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com